

18వ వసంతంలోకి

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్





శుక్రవారం 24 జనవరి 2025 పేజీలు 13


# నాలాల విస్తరణపై సమీక్ష

**వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలి**

**అధికారులకు సూచించిన పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ**




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అధికారులను ఆదేశించారు. గురువారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం లో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి,ఎస్ ఎన్ డి పి అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్ లలో రూ.79 కోట్ల 58 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నాలాల విస్తరణ పనులు చేపడుతున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలల విస్తరణ పనులు సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలని, ప్రధాన రహదారుల పై పనులు జరుగుతున్న సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సూచించాలని అన్నారు. యుద్ధప్రాతిపదికన పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని,నాల నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు సూచించారు .ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ డి పి అధికారులు సీఈ కోటేశ్వరరావు, ఏఈ భాస్కర్ రెడ్డి, డీఈలు రాజు, శశిధర్, ఏఈలు వెంకటేష్, మహేం దర్ రెడ్డి, యుగంధర్,జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎస్ఈ శంకర్ నాయక్, ఈఈ జికె దుర్గాప్రసాద్ ,

మిగతా 2లో

## సైన్స్ ఫెయిర్‌తోనే

# విద్యార్థుల ప్రతిభ

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : సైన్స్ ఫెయిర్ లు విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను, ప్రతిభను వెలికి తీస్తాయని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురు వారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీలోని ఫ్రొబెల్స్ గార్డెన్ ఉన్నత పాఠశాల 50వ వార్షికోత్స వం సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఆయన ప్రారం భించారు. పాఠశాల యాజమాన్యం ఇందుమతి, వినూత్న, వికాసిత ఆధ్వర్యంలో

మిగతా 2లో

# వేలం పేరుతో ప్రజలను మోసం చేస్తున్న హౌసింగ్ బోర్డు

**రోడ్ల విస్తరణలో ప్లాట్లు పోయే ప్రమాదం ఉంది : శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్లాట్ల వేలం పేరుతో ప్రజలను మోసం చేయొద్దని ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు హౌసింగ్ బోర్డు అధికారులకు సూచించారు. హౌసింగ్ బోర్డు అధికారులు ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తు న్నారని ధ్వజమెత్తారు. మున్సిపల్ చట్టాలను, మాస్టర్ ప్లాన్ లను పరిగ ణన లోకి తీసుకోకుండా ప్లాట్లను అమ్ముకుని సొమ్ముచేసుకో వడమే ధ్యేయంగా పనిచేయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రధానంగా హైదరాబాద్ మాస్టర్ ప్లాన్ ప్రకారం కెపిహెచ్బి కాలనీ ఏడవ ఫేస్ నుంచి గోపాల్ నగర్ వైపు 200 ఫీట్లుగా నిర్ణయించిన రోడ్డు కు పక్కన ఉన్న 146 గజాలు , 78 (50) గజాల రెండు ప్లాట్ లకు 80 ఫీట్ల రోడ్డును చూపుతూ అమ్మకానికి పెట్టడం ద్వారా మోసం చేస్తున్నారని విమర్శించారు. అ రెండు ప్లాట్లను కొనుగోలు చేసేవారు రేపటి రోజున రోడ్డు విస్తరణలో ప్లాట్లు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. అధికారులు మాత్రం రోడ్డులో ప్లాట్లు పోతే జిహెచ్ఎంసి నష్ట పరిహారం కింద టీడీఆర్ ఇస్తారని చెపుతున్నారని అలా చూసినా సరే ప్లాట్ కొన్న ధరకు టీడీఆర్ ధరను పోల్చితే పావు వంతు కూడా రాదని తెలిపారు. ప్రజలను మోసం చేయడమే లక్ష్యంగా హౌసింగ్ బోర్డు భూములను వేలం వేయడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. నిజానికి వేలానికి పెట్టిన 24 ప్లాట్లలో ఒకటి రెండు మినహా ఏ ఒక్క ప్లాట్ కూడా వాస్తు ప్రకారం చూసినా, స్థల విస్తీర్ణం ప్రకారం చూసినా, చివరకు ఇళ్ల నిర్మాణం కోసం జిహెచ్ఎంసి అనుమతుల ప్రకారం చూసినా ఏ ఒకటి కూడా ఉపయోగపడదన్నారు. కూకట్ పల్లి ప్రాంతాలలోని ప్రజలు హౌసింగ్ బోర్డు భూములను కొనుగోలు చేసే ముందు అన్ని రకాలుగా పరిశీలించి ముందుకు సాగాలని సూచించారు. ఒక్కసారి కొనుగోలు చేసిన తరువాత హౌసింగ్ బోర్డు కానీ ఏ ఇతర ప్రభుత్వ సంస్థలు కానీ బాధ్యత వహించవని గుర్తించాలని తెలిపారు. నిజంగా నివాసయోగ్యమైన స్థలం ఉంటే కొనుగోలు చేయొచ్చునని అందుకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. శుక్రవారం జరిగే వేలం ప్రక్రియ లో పాల్గొనే ప్రజలు తప్పనిసరిగా ముందస్తుగా అన్ని పరిశీలించుకొని కొనుగోలు చేయాలని సూచించారు.

# సూర్య క్యాలండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లా “సూర్య దిన పత్రిక ”నూతన సంవత్సర క్యాలండర్‌ను గురువారం మధ్యాహ్నం లక్డికాపూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేకంగా “సూర్య” దినపత్రిక హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ బీట్ సిటీబ్యూరో రిపోర్టర్ జి. శ్రీనివాస్‌జీతోకల్సి నూతన సంవత్సరం క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సూర్య క్యాలండర్‌ను ఎంతో చక్కగా రూపొందించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పర్సనల్ సెక్రెటరి జి. వెంకట్రామ్‌రెడ్డికూడ పాల్గొన్నారు.

# హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్‌ను తక్షణమే సవరించాలి

- హెచ్ఎండిఏ ఆదాయంలో సగం స్థానిక సంస్థలకు ఇవ్వాలి
- పేద రైతుల భూములను కన్జర్వేటివ్ జోన్ నుంచి తొలగించాలి
- ఓఆర్ఆర్ పరిధిలోని భూములను రెసిడెన్షియల్ జోన్‌లోకి మార్చాలి
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిజెపి అధ్యక్షులు మల్లారెడ్డి డిమాండ్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హెచ్ఎండిఏ తన మాస్టర్ ప్లాన్ లో మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా పరిధి లోని పేద రైతుల భూములను కన్జర్వేటివ్ జోన్లో పెట్టి బడా బాబుల భూములను మల్టీజోన్, రెసిడెన్షియల్ జోన్లలో పెట్టడం అన్యాయమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిజెపి అధ్యక్షులు మల్లారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్ సవరించి, చిన్న సన్న కారు పేద రైతుల భూములను కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం హైదరగూడ, ఎన్ఎస్ఎస్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా బిజెపి నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ జిల్లా పరిధిలో పేదలకు భూములు ఉన్న ఇల్లు కట్టుకోలేక పోతున్నారని ఆవేదన చెందారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని భూములను రెసిడెన్షియల్ జోన్ లోకి మార్చి ఆ భూములకు రోడ్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ జిల్లా పరిధిలోని 850 గ్రామాల్లో ఉన్న 50 వేల మంది చిన్న సన్నకారు పేద రైతులను కాపాడకుంటే ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని అన్నారు. 12 ఏండ్లుగా హెచ్ఎండిఏ తన మాస్టర్ ప్లాన్ ను సవరించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే మాస్టర్ ప్లాన్ లో పేద రైతుల భూములను కాపాడేందుకు ప్రణాళికలు రచించాలని కోరారు. హెచ్ఎండిఏ వసూలు చేస్తున్న పనుల్లో సగం వాటా ను స్థానిక సంస్థలకు కేటాయించి వాటి అభివృద్ధికి సహకరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు విఘ్నేశ్వర్, ప్రసన్న నాయుడు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు అంజన్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాలాల విస్తరణపై సమీక్ష




**మొదటి పేజి తరువాయి :**

ఈఈ కివిఎస్ రాజు, డీఈఈ లు ఆనంద్, దుర్గాప్రసాద్ , విశాలాక్షి, శ్రీదేవి, ఏఈలు ప్రశాంత్,ప్రతాప్, జగదీష్ , రషీద్, సంతోష్ రెడ్డి, సంతోష్, డీఈ స్ట్రీట్ లైట్స్ కవిత అధికారులు పాల్గొన్నారు. అనంతరం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ నల్లగండ్ల చెరువు నుండి బిహెచ్ఈఎల్ చౌరస్తా గ్యాస్ గోడౌన్ నాల వరకు రూ. 28 కోట్ల 45 లక్షల రూపాయల అంచనావ్యయంతో చేపట్టబోయే నాల విస్తరణ నిర్మాణం పనులను, బాక్స్ నిర్మాణం పనులను జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి,,ఎస్ ఎన్ డి పి విభాగం సీఈ కోటేశ్వరరావు ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. 1.గఫూర్ నగర్ కాలనీ జంక్షన్ నుండి దుర్గం చెరువు వరకు రూ. 11 కోట్ల 55 లక్షల రూపాయలతో ఆర్ సిసి బాక్స్ డ్రైన్ నిర్మాణం. 2.జనార్దన్ హిల్స్ కాలనీ నుండి యూరో కిడ్స్ స్కూల్ వరకు రూ. 13 కోట్ల 86 లక్షల రూపాయలతో వరద నీటి కాల్వ నిర్మాణం. 3.గురునాథం చెరువు నుండి పటేల్ చెరువు వరకు రూ. 6 కోట్ల 80 లక్షల రూపాయలతో బాక్స్ డ్రైన్ నిర్మాణం. 4.పటేల్ చెరువు నుండి గంగారాం చెరువు వరకు రూ. 18 కోట్ల 92 లక్షల రూపాయలతో బాక్స్ డ్రైన్ నిర్మాణం. 5.నల్లగండ్ల చెరువు నుండి బిహెచ్ఈఎల్ చౌరస్తా గ్యాస్ గో డౌన్ నాల వరకు రూ.28 కోట్ల 45 లక్షల రూపాయలతో బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మంజూరైన నాలల విస్తరణ పనులు.

# ఎన్కోర్ ఆల్కమ్ ప్లాంట్ రెడీ

- అల్యూమినియం డోర్స్, విండోస్ తయారీలో దేశంలో అతిపెద్ద కేంద్రం
- భారత్‌లో తొలి ఆటో రోబోటిక్ ఫెసిలిటీ సైతం ఇదే,
- దశలవారీగా రూ.60 కోట్లు వెచ్చిస్తున్న కంపెనీ,
- ఎన్కోర్ ఉడ్‌క్రాఫ్ట్స్ ఫౌండర్ అవుతు శివ కోటి రెడ్డి



Encore®
ALUMINIUM
"Metal For Every Purpose"

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: అల్యూమినియం డోర్స్, విండోస్ తయారీ రంగంలో ఉన్న హైదరాబాద్ సంస్థ ఎన్కోర్ఆల్కమ్ గుజరాత్లో నెలకొల్పిన అత్యాధునిక ప్లాంటులో కార్యకలాపాలు ప్రారంభం అయ్యాయి. సూరత్ వద్ద 1,84,000 చదరవు అడుగుల విస్తీర్ణంలో ఇది ఏర్పాటైంది. అల్యూమినియం డోర్స్, విండోస్ విభాగంలో భారత్లో తొలి ఆటో రోబోటిక్ ఫెసిలిటీ ఇదేనని ఎన్కోర్ ఉడ్క్రాఫ్ట్స ఫౌండర్, సీఎండీ అవుతు శివ కోటి రెడ్డి తెలిపారు. విస్తీర్ణం పరంగా దేశంలో ఇది అతిపెద్ద కేంద్రంగా నిలుస్తుందని చెప్పారు. ఈ ప్లాంటుకు దశలవారీగా రూ.60 కోట్లు వెచ్చిస్తున్నట్టు వెల్లడించారు. జర్మనీ సాంకేతికత ఉపయోగించాం. రోజుకు 35,000 చదరవు అడుగుల తయారీ సామర్థ్యం ఈ ఫెసిలిటీ ప్రత్యేకత. హైదరాబాద్లోని హైటెక్స్లో జనవరి 24 నుంచి జరిగే ఏస్టెక్ ట్రేడ్ ఫెయిర్లో అత్యాధునిక, వినూత్న ఉత్తత్తులను ప్రదర్శిస్తాం. ఇప్పటికే యూఎస్ఏ, యూకే, దుబాయ్, ఈయూ లో ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి సత్తా చాటాం. ప్రపంచ దిగ్గజ కంపెనీలకు ధీటుగా సొంత ఆర్అండ్డీతో, ఇటలీ డిజైనర్ల సహకారంతో ఉత్పత్తులను తయారు చేస్తున్నాం. 3,500ల కుపైగా ప్రాజెక్టులు పూర్తి చేశాం అని వివరించారు. ఎత్తు, వెడల్పు పరంగా ఎన్కోర్ ఆల్కమ్ తయారు చేసిన 20 అడుగుల స్లైడింగ్ డోర్ భారత్లో అతిపెద్దదని ఆల్కమ్ డైరెక్టర్ జయంతి భాయ్ పటోలా తెలిపారు. అత్యంత నాణ్యమైన రోలర్స్ను స్లోవేకియా నుంచి దిగుమతి చేసుకుంటున్నామని శివ కోటి రెడ్డి తెలిపారు. అల్యూమినియం డోర్స్, విండోస్, రైలింగ్స్, గ్లాస్ ఫసాడ్స్ తయారు చేస్తున్నాం. ఆస్ట్రేలియా, మధ్యప్రాచ్య దేశాల్లో త్వరలో అడుగుపెట్టనున్నాం. భవిష్యత్ అంతా మెటల్ డోర్లదే. కొత్త ప్లాంటు రాకతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 500 మందికి ఉద్యోగావకాశాలు లభించాయి. ఇప్పటికే సూరత్లో 60,000 చదరవు అడుగుల విస్తీర్ణంలో రోజుకు 10,000 చదరవు అడుగుల తయారీ సామర్థ్యం గల ప్లాంటు ఉంది. పోటీ కంపెనీలతో పోలిస్తే మా ఉత్పత్తులు 300 శాతం మెరుగ్గా ఉంటాయి. కస్టమర్ కోరుకున్నట్టు ఆర్కిటెక్చరల్ ఉత్పాదనలు కంపెనీ ప్రత్యేకత అని చెప్పారు.

# సైన్స్ ఫెయిర్‌తోనే విద్యార్థుల ప్రతిభ

**మొదటి పేజి తరువాయి :**

జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్స్ ను పరిశీలించిన ఎమ్మెల్యే వారి ప్రతిభను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ .. విద్యార్థులు సైన్స్ పట్ల మరింత అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రాథమిక స్థాయిలోనే సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని విద్యను అభ్యసించాలన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో దేశం అగ్రస్థానంలో ఉండాలంటే ప్రతిభావంతులైన శాస్త్రవేత్తలు తయారు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉపాధ్యాయులు సైతం విద్యార్థులకు సైన్స్ పట్ల మరింత ఆసక్తి, అవగాహన పెంపొందేలా విద్యా బోధన చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో చదివిన ఎంతో మంది విద్యార్థులు, నేడు శాస్త్రవేత్తలుగా ఉన్నత స్థాయిలో ఉన్నారని గుర్తు చేశారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్ట్ లు, పాఠశాల ఉపాధ్యాయుల పనితీరుకు అద్దం పడుతుంద న్నారు. విద్యార్థులకు చదువుతో పాటు తమకు నైపుణ్యం ఉన్న రంగాల్లో రాణించే విధంగా పాఠశాల యజమాన్యం విశేష కృాఎషి, తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ కార్పొరేషన్ కార్పొరేట ర్ ఏకే మురుగేష్, బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు చిన్నా యాదవ్, పాఠశాల కరస్పాండెంట్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఈటెలను తప్పు దోవ పట్టించిన స్థానిక రియల్ బ్రోకర్లు

- పూర్తి వివరాలను ఎంపీ ఈటెలకు అందజేస్తాం
- తమ భూమికి ప్రభుత్వం రక్షణ కల్పించాలి
- శ్రీహర్ష కన్స్ట్రక్షన్స్ ప్రతినిధులు ఆలూరి వెంకటేష్, ఆలూరి విజయ్ భాస్కర్‌లు వెల్లడి



హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఘట్కేసర్ మండల్, కొర్రెముల గ్రామం, ఏకశిల నగర్ లో జరిగిన దాడి పూర్తిగా అవగాహనలోపంతోనే జరిగిందని శ్రీహర్ష కన్స్ ట్రక్షన్స్ ప్రతినిధులు ఆలూరి వెంకటేష్, ఆలూరి విజయ్ భాస్కర్ లు తెలిపారు. ఈ మేరకు గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతులు చెరుకు నర్సింహా గౌడ్, ఎన్.వెంకటనారాయణ, బి.సురేందర్ రెడ్డిలతో కలసి వారు మాట్లాడుతూ కొర్రెముల గ్రామం సర్వే నెం.739 నుండి 742 వరకు 47-25 గుంటల భూమిని 2007లో కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఇక్కడ రెండు వేల ప్లాట్లు అని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎంపీ ఈటెలను స్థానిక రియల్ బ్రోకర్లు తప్పుదోవ పట్టించారని అన్నారు. తమ స్థలంలోకి అక్రమంగా ప్రవేశించడమే కాక పేద మధ్య తరగతి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి ఆ ప్రాంతంలో ఉద్రిక్తత పరిస్థితులు తీసుకువచ్చారని అన్నారు. తప్పుడు సమాచారంతో స్థానిక ప్రజాప్రతినిధిని అక్కడికి ఆహ్వానించడంతో ఆయనను చూసుకొని రియల్ బ్రోకర్లు చెలరేగి పోయారని పేర్కొన్నారు. సీబీసీఐడీ, ఏసీబీతో విచారణ చేయిస్తే అన్ని విషయాలు బయటపడతాయని తెలిపారు. తమను రౌడీలు, గుండాలుగా చిత్రీకరించారని ఆవే దన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని భూమికి రక్షణ కల్పించడంతో పాటు తమపై దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# సనత్‌నగర్‌లో కాంగ్రెస్ మహిళా సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘన విజయం

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : సనత్నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా సభ్యత్వ నమోదు కార్యక్రమం భారీగా విజయవంతమైందనీ ఈ కార్యక్రమానికి న్ని నిర్వహించిన సనత్నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డా. కోట నీలిమ పేర్కొన్నారు. మహిళల నుంచి పెద్దసంఖ్యలో కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోవడంపై సంతోషం వ్యక్తం చేసిన డా. నీలిమ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మహిళల హక్కులకు పెద్దపీట వేస్తుంది. కాంగ్రెస్ పార్టీకి పెద్దదిక్కు, స్ఫూర్తి సోనియా గాంధీ అన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్, తెచ్చింది సోనియమ్మ. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి గట్టి పోటీ ఇవ్వడం, ప్రజల హక్కుల కోసం పోరాడడం మాత్రమే కాదు, మహిళాశక్తిని చాటిచెప్పడంలోనూ కాంగ్రెస్ పార్టీ ముందుందన్నారు. పెద్దసంఖ్యలో మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరడ మే ఇందుకు నిదర్శనం, అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళలకు గౌరవం ఇచ్చే పార్టీ కాంగ్రెస్ మాత్రమే. కాంగ్రెస్ పార్టీ మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉంది. ఈ కార్యక్రమం పార్టీకి మహిళల మద్దతు ఎంత మక్కువగా ఉందో తెలియజేస్తుంది. పార్టీలో చేరిన ప్రతి మహిళా సభ్యురాలికి కృాఎతజ్ఞతలు తెలుపుతున్నాను, అని అన్నారు. తలసాని కాంగ్రెస్లో చేరుతారన్న పుకార్లపై స్పందన తలసాని శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరుతారన్న పుకార్లపై స్పందించిన డా. నీలిమ, ఇది పుకార్ల కంటే మించి మరొకటి కాదు. ప్రజల్లో అపోహలు కలిగించేందుకు ఓ కుట్ర మాత్రమే. అధికారంలో లేకుండా పోయిన తర్వాత బీజేపీ, ఇతర పక్షాలు ఇలాంటి పుకార్లతో ప్రజలను దారి తప్పించాలనే ప్రయత్నం చేస్తున్నాయి. పుకా ర్లకు ఎవ్వరూ నమ్మకండి, అని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మహిళా ప్రెసిడెంట్ కవిత, డివిజన్ మహిళా నాయకురాళ్లు, సీనియర్ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశానికి చేసిన సేవలు మరువలేనివి రవికుమార్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారతదేశ స్వాతంత్ర్య సమర యోధుడు, నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వేచ్ఛ ఇస్తాను అనే ఆయన నినాదం తో ఆజాద్ హింద్ ఫౌజ్ అనే సైన్యాన్ని స్థాపించారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని దీనబంధు కాలనీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన నేతాజీ చిత్రపటానికి బీజేపీ నాయకులు , కార్యకర్తలతో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ను స్మరించుకుంటూ ఆయన జరిపిన సాయుధ పోరాటం ద్వారా భారతదేశాన్ని బ్రిటిష్ పాలన నుండి విముక్తి చెయ్యాలని తలచిన వారిలో సుభాష్ చంద్రబోస్ ప్రముఖులని తెలిపారు. అంతేకాకుండా నేతాజీ జన్మదినాన్ని పరక్రమ దివాస్ గా జరుపుకుంటామని అన్నారు. ఆయన జాతీయవాదం దేశభక్తికి ప్రతీక అని అన్నారు. ఆయన జీవితం చేసిన పనుల గురించి లేదా ఆయన మరణం గురించి చాలా విషయాలు మనం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వంశీ రెడ్డి, బాలు యాదవ్, రమేష్, బిజవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్, సీనియర్ నాయకులు పర్వతాలు యాదవ్, నర్సింగ్ యాదవ్, గోపాల్ రావు, భూపాల్ రెడ్డి, రాజి రెడ్డి, చారి, నర్సింగ్ రావు, నరేష్, మురళీ, శ్రీకాంత్ యాదవ్, విజయ్, కళ్యాణ్, లలితా రెడ్డి, మమత, కవిత, రేణుక, బంటీ, పవన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్‌రెడ్డినగర్‌లో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

### గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃతెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో ఘనంగా జరిగాయి. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, కంటెస్టెడ్ కార్పొరేటర్, మాల్కాజ్‌గిరి పార్లమెంట్ టీడీపి అడ్ హాక్ కమిటి సభ్యులు గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని ఎన్జీఓస్‌కాలనీలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. మంచి సమాజ నిర్మాణం కోసం తెలుగుదేశం పార్టీ ఎప్పటికి కృషి చేస్తుందని, అందుకోసం ప్రజా సంక్షేమం కోసం, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి నాయకులు ముందుకు సాగుతున్నారని ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం కోసం, బడుగుల అభ్యున్నతి కోసం తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ అవసరం ఎంతైనా ఉందని విజయ్‌నేత ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీను నేత, వెంకటేశ్వర్‌రావు, మహేష్, ప్రవీణ్, పంపన తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల్లో కార్పొరేటర్ మార్నింగ్ వాక్





హయత్ నగర్, మేజర్ న్యూస్ః మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని గురువారం మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీకృష్ణ హిల్స్, సీఎస్ఆర్ కాలనీ, శివ గంగా కాలనీలో జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కాలనీ సంక్షేమ సభ్యులతో కలసి పర్యటించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా కాలనీల్లో ఉన్న సీసీ రోడ్డు సమస్య మరికొద్ది రోజుల్లో పూర్తి చేస్తామని, శ్రీకృష్ణ హిల్స్ లో రోడ్ల మధ్యలో పెద్ద బండరాల్లు రావడం వల్ల వచ్చిన బడ్జెట్ సరిపోకపోవడం వలన లైన్లో పెండింగ్ ఉందన్నారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మిగిలి ఉన్న పనుల పూర్తి చేసేందుకు బడ్జెట్ సాంక్షన్ చేయించి పనులు పూర్తి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు శ్రీనివాస్, మెంగ సత్తిపండు, సుర్వి శ్రీనివాస్ గౌడ్, రవీందర్ రావు, లింగయ్య యాదవ్, పల్లె గోపాల్ రెడ్డి, ఎర్ర శ్రీను, బీజేపీ నాయకులు కడారి యాదగిరి, సాయిరామ్ గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి, జయతేజ, ఎర్ర ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా 'ఫ్యూచర్ ఇజ్ హియర్' సదస్సు రెండో ఎడిషన్

బంజారాహిల్స్,మేజర్ న్యూస్: హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో 'ఫ్యూచర్ ఇజ్ హియర్' సదస్సు రెండో ఎడిషన్ ఘనంగా నిర్వహించారు. 31 సంస్థల నుంచి 200కుపైగా శాస్త్రవేత్తలు, విద్యార్థులు, ఆఫ్తాల్మాలజిస్టులు పాల్గొన్న ఈ సదస్సు జీన్ల ఎడిటింగ్, స్టెమ్ సెల్ థెరపీ, బయోమెటీరియల్స్ వంటి కంటి సంరక్షణ సాంకేతికతలపై దృష్టి సారించింది. అమెరికా, జర్మనీ తదితర దేశాల శాస్త్రవేత్తలు సహకారం, నిధుల అవకాశాలపై చర్చించారు. పీహెచ్‌డీ విద్యార్థుల పరిశోధనలకు గుర్తింపు ఇస్తూ ఉత్తమ పోస్టర్లకు పురస్కారాలు ప్రదానం చేశారు.



ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని గురువారం గచ్చిబౌలిలోని ఆయన నివాసంలో టిఆర్ఎస్ నాయకులు మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ , డివిజన్ అధ్యక్షులు రఘుమారెడ్డి ,గోపాల్ నాయక్ ,మాజీ వార్డ్ కమిటీ మెంబర్ ఎండి సయ్యద్ పాష లు మర్యాదపూర్వకంగా కలిశారు. కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకుడు నాగులూరి సాయిబాబా



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నేతాజీ సుభాష చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ నాగులూరి సాయిబాబా. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆజాద్ హింద్ ఫోజ్ స్థాపించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన వీరుడు యువతకు స్ఫూర్తి ప్రదాత నేతాజీ సుభాష్ అని ఆయన దేశానికి చేసిన సేవను గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, కృష్ణ, తిరుపతి, దేవుడు వెంకట్, అంజి, బాబు ప్రమోద్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత నేతాజీదే : మాధవరం కాంతారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : స్వాతంత్ర పోరాటం అహింసా మార్గంలోనే కాదు వీర మార్గంలోనూ తెల్లవారిపై పోరాడుదామని పిలుపిచ్చిన మహావీరుడని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జి మాధవరం కాంతారావు అన్నారు. గురువారం జనతా నగర్ బిజెపి సీనియర్ నాయకులు యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంతారావు హాజరై నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం అహింసా మార్గంలోనే కాదు వీర మార్గంలోనూ బ్రిటర్లపై పోరాడుదామని ఆజాద్ హిందూ ఫౌజ్‌ను స్థాపించి దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో కీలకపాత్ర వహించారు. భారత ప్రభుత్వం బోస్ జయంతిని 'పరాక్రమ్ దివస్‌గా' నిర్వహిస్తుంది, ఆయన శక్తివంతమైన నినాదం "నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వేచ్ఛ ఇస్తాను" భారతీయులలో దేశభక్తిని ప్రేరేపిస్తుంది. రవీంద్రనాథ్ ఠాగూర్ నేతాజీ"ని "దేశ్ నాయక్" అనే బిరుదును అందించారన్నారు. క్రమశిక్షణ, దేశభక్తి, దైవభక్తి ఉన్న సేవాతత్పరుడైన సుభాష్ చంద్రబోస్ జీవితం ఆయన పోరాట స్ఫూర్తి మనకు ఆదర్శమని కాంతారావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మూసాపేట్ డివిజన్ మాజి అధ్యక్షులు, జిల్లా కన్వీనర్ ఈగల సాయి, బిజెపి నాయకులు కిరణ్, కిషోర్ నేతాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాందేవ్ ఆసుపత్రిలో ఘనంగా రాణి కుముదిని దేవి జయంతి వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రాందేవ్ ఆస్పత్రి ప్రాంగణంలో గురువారం రాణి కుముదిని దేవి 114 వ జయంతిని పురస్కరించుకొని నూతనంగా ఏర్పాటు చేసిన గ్యాస్ట్రోఎంట్రాలజీ విభాగాన్ని డైరెక్టర్ విక్రమ్ దేవ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ప్రాంగణంలో రాణి కుముదిని దేవి జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. అనంతరం విక్రమ్ దేవ్ రావు మాట్లాడుతూ వంద ఏళ్ళ క్రితమే మహిళా సాధికారిత కోసం పాటుడిన గొప్ప వ్యక్తి అని కొనియా డారు. ఆమె స్ఫూర్తితోనే రాందేవ్ రావ్ అస్పత్రి లో వైద్య సేవలని పేదలకు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గ్యాస్ట్రోఎంట్రాలజీ వైద్య నిపుణులు డాక్టర్ పబ్బిశెట్టి వెంకటేష్, ఎండి డాక్టర్ కమలాకర్, అస్పత్రి డైరెక్టర్ లు రన్తి దేవ్, మీరా రావు, జ్యోతి రావు, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావు , అస్పత్రి సి ఈ ఓ యోబు, డాక్టర్ అనంత రెడ్డి , డాక్టర్ ఛాయదేవి, ఇతర డాక్టర్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

In the Court of I ADDL JUNIOR CIVIL JUDGE -CUM-V ADDL METROPOLITAN AGISTRATE,Medchal-Malkajgiri District at L.B.Nagar.
O.S.No.1721/21

BETWEEN:
Canara Bank - Uppal 2 Branch, (Syndicate Bank merged into Canara Bank) Rep. by its Senior Manager, P.B.N.V. Satish Kumar, S/o P.B. Rama Krishna Rao, H.No.9-15, 16, Peerzadiguda, 1721/202-1 Uppal - Ranga Reddy District, Hyderabart-500039.
... Plaintiff

AND
1. M/s Vaibhava Laxmi Podupu Sangam C/o Nampally Vijaya Laxmi, W/o N. Nagesh, H.No.4-7-9/1/20/1, Raghavendra Nagar, Jhonson School, Nacharam, Hyderabad-500 076, Telangana State. (Cell No.9182334366) 2. Nampally Vijaya Laxmi (1st Leader), W/o N. Nagesh, Aged about 30 years, Occ: Self Help Group, H.No.4-7-9/1/20/1, Raghavendra Nagar, Jhonson School, Nacharam, Hyderabad-500 076, Telangana State. (Cell No.9505658102 - Email: nageshn53@gmail.com)3. Bairapaka Renuka (2nd Leader), W/o B. Anjaneyulu, Aged about 43 years, Occ: Self Help Group H.No.21-96/6, Chilkanagar, Beside Shivalayam, Uppal, Hyderabad-500 039, Telangana State. (Cell No.9000525878).
...Defendant No 1 to 3

Take Notice that the Plaintiff Bank have filed the said suit against Defendant No. 1to3 for recovery of Rs.6,62,759/- with Interest at 10.65% per annum thereon from 01-11-2021.The suit is posted to 12-02-2025 for your appearance beforethe Hon'bleI ADDL JUNIOR CIVIL JUDGE -CUM-V ADDL METROPOLITAN MAGISTRATE,Medchal-Malkajgiri District at L.B.Nagar.
. If you fail to appear in person or through an Advocate on 12-02-2025 at 10.30 am before the above court, you will be set ex-party and the suit may be decided by the Court in your absence.

(BY ORDER OF THE COURT)
Y.M. KANTAIAH, V.RAVI KUMAR
S. SWAPNA, Advocates, H.No.8-1-18/49/2, Kranthinagar, Karmanghat, Hyderabad - 500 0079,
Cell: 94416 97962 - Ph.No.040-24097962

# పార్కులో సదుపాయాలు కల్పించాలి

## చందానగర్ డీసీని కోరిన గౌతమ్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ సర్కిల్ పరిధిలోని గౌతమినగర్ కాలనీలో ఉన్న పార్కులో సదుపాయాలు కల్పించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సర్కిల్ ఉపకమిషనర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో ఉన్న జీహెచ్ఎంసీ పార్కులో పలు సదుపాయాలను కల్పించాలని కోరారు. ముఖ్యంగా పార్కులో వాకింగ్ ట్రాక్ దెబ్బ తిన్నదని, దానికి మరమ్మత్తులు చేపట్టాలని, అలాగే కంకరతో గ్రౌండ్ను లెవలింగ్ చేయాలని, మొక్కలు పెంచేందుకు ఎర్ర మట్టిని ఏర్పాటు చేయాలని, సందర్శకులు కూర్చునేందుకు బెంచిలను ఏర్పాటు చేయాలని, వాకింగ్ ట్రాక్ బార్డర్లకు పెయింటింగ్ వేయాలని, అలాగే కాంపౌండ్ వాల్, ఎంట్రన్స్ గేట్కు సైతం పెయింట్ వేయాలని, ఇంకుడు గుంతను నిర్మించాలని, మొక్కల సంరక్షణకు వలలను ఏర్పాటు చేయాలని, సూచన, హెచ్చరిక బోర్డులను కూడా ఏర్పాటు చేయాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ సలహాదారు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, అధ్యక్షుడు నూనె సురేందర్, ప్రధాన కార్యదర్శి బాదం సాయిబాబు, కోశాధికారి కేవీ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేశవరావుకు వినతిపత్రం

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కార మంత్రి వర్గ ఉప సంఘం సభ్యులు మరియు సీనియర్ కాంగ్రేస్ పార్టీ నాయకులు కే కేశవరావు ను గురువారం కె రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి, ఇ.వినాయక రెడ్డి గ్రేటర్ హైద్రాబాద్ జోనల్ కార్యదర్శి ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ముఖ్యమంత్రి రవాణా శాఖా మంత్రి తో మాట్లాడి ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం కల్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కేశవ రావు 2019 సమ్మె నివారణకు యూనియన్ నాయకులతో మాట్లాడి పరిష్కారం చేయడానికి డిల్లి నుండి హైదరా బాద్ వచ్చిన తర్వాత అప్పటి టి ఆర్ ఎస్ ఆది నాయకత్వం కల్పించుకుని ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరపకూడదని ఆదేశించినందున ఆ రోజు నేను ఏమి చేయలేక కోయాలని గుర్తు చేశారు. ఇప్పుడు తప్పకుండ ఆర్టీసీ కార్మకుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి, రవాణా శాఖా మంత్రి దృాఎష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తారని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.



# ఘనంగా స్వామి వివేకానంద జయంతి ముగింపు ఉత్సవాలు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రపంచమంతా భారతదేశం వైపు చూసేలా చేసిన మహోన్నత వ్యక్తి ,శక్తి స్వామి వివేకానంద అని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఎం కుమార్ అన్నారు. తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 వ జయంతి ముగింపు ఉత్సవాలను నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విసి ఎం కుమార్ ప్రసంగించారు. జీవితంలో ఏదైనా సాధించాలంటే సాధ్యపడేది యవ్వనంలోనే అని.... యువత తమ శక్తి యుక్తులను పూర్తిస్థాయిలో ఉపయోగించుకొని దేశ ఐక్యతకు కృాఎషి చేయాలన్నారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పిఎస్ నారాయణ మాట్లాడుతూ.. వివేకానంద తన ప్రసంగాల ద్వారా ప్రపంచ దేశాలలో భారతదేశానికి మంచి గుర్తింపు, గౌరవం తెచ్చాడని అన్నారు .తెలంగాణ సాహిత్య అకాడమీ భాషా మరియు సంస్కృాఎతిక శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్ బాలచారి మాట్లాడుతూ.. అపజయాలకు యువత లొంగిపోవద్దని ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని సూచించారు. జాతీయ పర్యావరణ పరిరక్షణ మరియు అభివృాఎద్ధి మండలి సలహాదారులు డాక్టర్ లయన్ .కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పన్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్చంద్ మునాట్ జైన్, తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, కార్యదర్శి శ్రీమతి ఇట్టా ఉదయశ్రీ రెడ్డి, డాక్టర్ రవితేజ, కుమారి వచన ప్రియా పాటిల్, బత్తుల హేమంత్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి వెలిగించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎన్ లక్ష్మణ్ నాయక్ ,డాక్టర్ జె అచ్యుతా రెడ్డి దేవి, డాక్టర్ సారహ నహీద్, శ్రీమతి తయ్యబా తసీన్ డాక్టర్ డి సరిత, డాక్టర్ కటకం భాస్కర్, శ్ఎడ్ల నారాయణ, ఏ రాంబాబు, సావిత్రి, సుబేదార్ మణి కిషన్ ముదిరాజ్, శ్రృాఎతికాంత్ భారతి, జి నవీన్ కుమార్, చంద్రశేఖర్ చంద్రముఖి, భద్రమోని నరేందర్, సరిత నాయుడు లకు జాతీయ ఐక్యత అవార్డు 20 25 ను శాలువా పూలమాల జ్ఞాపికతో ఘనంగా సన్మానించి అవార్డు ప్రదానం చేశారు ముఖ్య అతిథి ప్రొఫెసర్ కుమార్ ను దివ్య సల్లాసింగ్ , దొండల మహేష్, తేలు పవన్ కుమార్, గోగికల్ బాలాజీ సూర్య వంశీ ఇందుగవల్లి సూరిబాబు, శ తేల్ సుధారాణి లకు జాతీయ యువజన అవార్డు శాలువా పూలమాల జ్ఞాపకతో ముఖ్య అతిథి సన్మానించి అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సరోజినీ నాయుడు వనిత మహా విద్యాలయ, రాజ్ బహదూర్ వెంకట్రాంరెడ్డి మహిళా కళాశాల ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా కళాశాల, బేగంపేట్ ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల ,జాగృాఎతి మరియు బిజేఆర్ డిగ్రీ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సంస్కృాఎతి కార్యక్రమాలను ప్రదర్శించారు.

# లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ లు గురువారం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ , సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేదింటిలో జరిగే శుభకార్యాలకు ప్రభుత్వ సహాయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద కుటుంబాలలో పెద్ద కొడుకుగా మారి ఆ కుటుంబాలకు అండగా నిలవడం గర్వకారణం అన్నారు. పేదలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్, కృాఎష్ణ తదితరులు పాల్గొన్నారు

## పద్మారావుగౌడ్కు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పరామర్శ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఇటీవల డెహ్రాడూన్ పర్యటనకు వెళ్ళిన సమయంలో గుండె పోటుకు గురై, చికిత్స పొందిన సికింద్రాబాద్ శాసన సభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావుగౌడ్ను గురువారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పరామర్శించారు. ప్రజాసేవకు అంకితమై మీ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయ వద్దని సూచించారు. ఇకనైనా మీ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్త తీసుకోవాలని, కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలని ఎమ్మెల్యే, 'పద్దన్న'కు సూచించారు. ఆయన త్వరగా కోలుకొని తిరిగి సికింద్రాబాద్ నియోజకవర్గం ప్రజలకు సేవలందించాలని ఎమ్మెల్యే 'మర్రి' ఆకాంక్షించారు. పద్మారావుగౌడ్ ను పరామ ర్శించిన వారిలో జవహర్ నగర్ కార్పొరేటర్ ఏకే మురుగేష్, మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# నేతాజీ నేటి యువతకు స్ఫూర్తి



సనత్నగర్,మేజర్ న్యూస్: నేతాజీ సుభాష్ చంద్ర బోస్ నేటి యువతకు స్ఫూర్తి అని సనత్నగర్ నియోజకవర్గ బిజెపి నాయకులు అన్నారు.సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి కార్యక్రమాన్ని సనత్నగర్ డివిజనులోని నెహ్రూ పార్కు వద్ద గురువారం నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూల మాలలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి బ్రిటీషర్లపై తిరుబాటు చేసిన వీరుడు నేతాజీ అని కొనియాడారు.ఆయన పోరాట స్ఫూర్తి దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో కీలక పాత్ర పోషించిందన్నారు.అటువంటి మహనీయుడిని స్మరించుకోవడం గర్వకారణమని తెలిపారు.యువత కూడా దేశం పట్ల భక్తి భావం పెంపొందించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దయానంద్,అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ ఆకుల మహేశ్,డివిజన్ మాజీ అధ్యక్షుడు క్రాంతికుమార్,ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు వై.శ్రీనివాస రావు,నాయకులు సుమన్ కుమార్,ఉమా,కృాఎష్ణ చైతన్య,చంద్రకుమార్, సదాశివ యాదవ్,రావుల లక్ష్మి నారాయణ,మురళి,ప్రవీణ్ గౌడ్,రాజేశం ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై జిహెచ్ఎంసి కమిషనర్‌ను కలిసిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు

## నియోజకవర్గ నెలకొన్న సమస్యలను పరిష్కరించండి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదరాబాద్ మహానగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తిని బీఆర్ఎస్ పార్టీ నగర మాజీ మంత్రులు తలసాని శ్రీనివాసయాదవ్, సబితా ఇంద్రా రెడ్డి, ఎంఎల్ఏ లు మాధవరం కృష్ణారావు, వివేకానంద, రాజశేఖర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గోపీనాథ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితరులతో పాటు పలువురు కార్పొరేటర్లు కలిశారు. హైదరాబాద్ మహానగరంలో ప్రజలు శానిటేషన్, వీధి దీపాలు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కూడా అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై ప్రశ్నించారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన పనులను, కొంతమేర పూర్తి చేసిన పనులను కూడా ఈ ప్రభుత్వ హయాంలో చేపట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులు శంకుస్థాపన కార్యక్రమంలో ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రొటోకాల్ పాటించకపోవడంపై పిర్యాదు చేశారు. ప్రజా సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లిందుకు ఎన్ని సార్లు ఫోన్ చేసినా కమిషనర్ స్పందించలేదని పలువురు మండిపడ్డారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు తదితర సంక్షేమ పథకాల అర్హుల జాబితా తయారీలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. అక్రమాలకు తావులేకుండా జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయిలో పరిశీలించి నిజమైన అర్హులను గుర్తించి వారికి అందజేయాలని కోరారు. అనంతరం కూకట్ పల్లి నియోజకవర్గం లో నెలకొన్న సమస్యలు పెండింగ్ పనులపై ఇప్పటికే పలుమార్లు విన్నవించినా పరిష్కారానికి నోచుకోలేదనీ వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో డివిజన్ల వారీగా కార్పొరేటర్లు వినతి పత్రాలు అందజేశారు.

# పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి




హైదరాబాద్ మేజర్ న్యూస్ : పెండింగ్లో ఉన్న నాలా పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలి నాలా పనులను పూర్తి చేయని ఎడల జిహెచ్ఎంసి కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి తెలియజేయడం జరిగింది. గురువారం ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని డిఎస్ నగర్ లో ఎన్నో రోజులుగా పెండింగ్లో ఉన్న నాలా పనులను అధికారులు కాంట్రాక్టర్లు పట్టించకపోవడంతో డిఎస్ నగర్ కాలనీవాసులు శనిక కార్పొరేటర్ శ్వేత మధుకర్ రెడ్డి కి ఫిర్యాదు చేయడంతో ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ మరిని కాంట్రాక్టర్లతో కలిసి డిఎస్ నగర్ ను పరిశీలించి వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను హెచ్చరించడం జరిగింది.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

## సిసి రోడ్డు పనుల పరిశీలనలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ పురం కాలనీ ఫేస్ – 2లో 23 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను గురువారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పరిశీలించారు. ప్రజా సంక్షేమం కోసం చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ సూచించారు. కాంట్రాక్టర్లు లాభా పేక్షనే కాకుండా ప్రజా సంక్షేమం కోసం వేసిన రోడ్లు నాలుగు కాలాల పాటు ఉండేలా చూడాలని తెలిపారు. డివిజన్ అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం ప్రజల మధ్యలో ఉంటు ప్రజాసంక్షేమం కోసం పని చేస్తానని అందుకోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కోరారు. కార్యక్రమంలోకాలనీ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, చిగురింత సికిందర్‌రెడ్డి, బాకారం నర్సింహ్మారెడ్డి, కల్లు విష్ణువర్ధన్‌రెడ్డి, మెండు పురుషోత్తంరెడ్డి, గోలి ప్రభాకర్‌రెడ్డి, గోలి సంజీవరెడ్డి, సత్తు వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆఫీసర్స్ కాలనీలో బీఆర్ఎస్ నాయకుల పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజ న్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీలో గురువారం బీఆర్ఎస్ నాయకులు భాగ్యానంద్ రావు, తోట నగేష్, బుద్ధి నర్సింగరావు, దినేష్ కుమా ర్, సుధాకర్ తదితరులు పర్యటించారు. ఈ కాలనీలో రూ 49 లక్షల వ్యయంతో నూత నంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను వారు పరిశీ లించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాలు మేర కు తాము కాలనీలో పర్యటించి ఈ పనులను పర్య వేక్షించినట్లు తెలిపారు. కాలనీ వాసులు తమకు ఎటువంటి సమస్య ఉన్నా, తమ దృష్టికి తీసుకుని వస్తే ఎమ్మెల్యే సహాకారంతో పరిష్కరిస్తామని స్థానికులకు హామీనిచ్చారు.నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించా లని వారు కాంట్రాక్టర్ కు సూచించారు. సాధ్య మైనంత త్వరగా పూర్తి చేసి ప్రజల వినియో గంలోకి తీసుకుని రావాలని వారు కోరారు.

# ఐ హెచ్ ఆర్ ఓ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మహమ్మద్ అఫ్జల్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్(ఐ హెచ్ ఆర్ ఓ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నల్లగొండ కు చెందిన మహమ్మద్ అఫ్జల్ ను నియమిస్తున్నట్లు (ఐ హెచ్ ఆర్ ఓ) వరల్డ్ ఛైర్మెన్ డాక్టర్ నేమ్ సింగ్ ప్రేమి తెలిపారు. ఆదివారం హైదరాబాద్, ఐ హెచ్ ఆర్ ఓ సౌత్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో 45 మంది సభ్యుల రాష్ట్ర ప్యానల్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వరల్డ్ చైర్మన్ నేమ్ సింగ్ ప్రేమి మాట్లాడుతూ .. మానవ హక్కుల పరిరక్షణ పై అవగాహన కలిగించడం శాసనసభ, న్యాయ వ్యవస్థ లలో హక్కుల కోసం వాదించడంలో కృషి చేయాలని రాష్ట్ర సభ్యులకు సూచించారు.. అనంతరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ అఫ్జల్ మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో ఇంతటి బాధ్యత అప్పగించినందుకు తనవంతుగా పని చేస్తానని అన్నారు. నీతి నిజాయితీ, బాధ్యతతో పనిచేస్తూ.. ప్రశ్నించే తత్వాన్ని ప్రజల్లో ఎవేర్నెస్ కలిగిస్తానని చెప్పారు. ఇంతటి బాధ్యతలు అప్పగించిన ఐ హెచ్ ఆర్ ఓ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మరియు ఎస్ హెచ్ ఆర్ సి చైర్మన్, డాక్టర్ చంద్రయ్య,సౌత్ ఛైర్మన్ సయ్యద్ కాజిమ్ అలీ హష్మీ, నలగొండ అధ్యక్షులు సయ్యద్ సల్మాన్ ఖాద్రి పాల్గొన్నారు..

# ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌ని పరామర్శించిన టిడిపి నాయకుడు వల్లారపు శ్రీనివాస్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: మొన్న డెహ్రాడూన్‌లో హార్ట్ స్ట్రోక్‌కి గురై స్టంట్స్ వేయించుకున్న మాజీ మంత్రి, మాజీ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ ఎంఎల్ఏ పద్మారావు గౌడ్‌ని వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన తెలుగుదేశం పార్టీ సికిం ద్రాబాద్ నియోజకవర్గం ఇంచార్జ వల్లారపు శ్రీనివాస్. ఈ సందర్భంగా వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ త్వరగా కోలుకోవాలని ఆకాం క్షించారు.

# అస్సాంను పెట్టుబడి గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే లక్ష్యం : మంత్రి రనోజ్ పెగు




బంజారాహిల్స్,మేజర్ న్యూస్: హైదరాబాద్‌లో జరిగిన 'అడ్వాంటేజ్ అస్సాం 2.0' రోడ్డు షోలో మంత్రి రనోజ్ పెగు అస్సాంను పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చెప్పారు. ఫిబ్రవరి 25, 26న గౌహతిలో నిర్వహించనున్న ఇన్వెస్ట్‌మెంట్ సదస్సుకు పెట్టుబడిదారులను ఆహ్వానించారు. అస్సాంలో టాటా గ్రూప్ సెమీకండక్టర్ అసెంబ్లీ యూనిట్ ప్రారంభించడంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధిలో పెద్ద ఎత్తున పెట్టుబడులు జరిగాయని వివరించారు. ఈ రోడ్డు షోలో ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్, పర్యాటకం, హెల్త్‌కేర్, ఫార్మా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడుల అవకాశాలను ప్రదర్శించారు. రాష్ట్రం పెట్టుబడిదారులకు సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థతో సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పిస్తోందని తెలిపారు.



కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట లోని పంచశీల స్కూల్ లో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మూసా పేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, నాయకులు జిల్లా గోపాల్, పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆహారపు అలవాట్ల మార్పులతో సంపూర్ణ ఆరోగ్యం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఆహారపు అలవాటులో కొద్దిపాటి మార్పులతో సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని సిబిఐ మాజీ డైరెక్టర్ జేడి లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం నగరంలో జరిగిన కార్యక్రమంలో ఆయుర్ కల్పిట సిరప్ లోగో ను ఆరోగ్య డైట్ సృష్టికర్త లక్ష్మణ్ పూడి తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో షుగర్, బిపి, థైరాయిడ్, ఒబిసిటి వంటి అనారోగ్య సమస్యలు సర్వ సాధారణంగా మారాయని అన్నారు. వీటన్నిటిని మన సాంప్రదాయ ఆహార విధానాలతో నయం చేసుకోవచ్చని అన్నారు. జీవనశైలి లో వచ్చిన మార్పుల కారణంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారి కోసం ఆరోగ్య డైట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. భారతీయ సాంప్రదాయ వైద్య చికిత్స అయిన ఆయుర్వేదంలో అనేక వ్యాధులను అరికట్ట వచ్చునని చెప్పారు.

# రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలి

- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్
- ప్రైవేట్.. కార్పొరేట్ మెడికల్ మాఫియా దందాను అరికట్టాలి,
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి,




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ మెడికల్ మాఫియా దందాను అరికట్టాలని,ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో, గురువారం కోఠి లోని డైరెక్టరేట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కార్యాలయ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ధర్నా నిర్వహించి ,కార్యాలయంలోకి చొచ్చుకెళ్తున్న నేపథ్యంలో పోలీసుల అడ్డుకుని అక్రమంగా అరెస్ట్ చేసి సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ లు మాట్లాడుతూ,ప్రజల ప్రాణాలతో వ్యాపారం చేస్తున్న ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్య ధోరణి కనబరుస్తున్నదని వాపోయారు. రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ ఆగడాలను అరికట్టడంలో పూర్తిగా విఫలం చెందారని ధ్వజమెత్తారు. ఇదే అదునుగా ప్రైవేట్ ఆసుపత్రులు తమ విశృంఖల వ్యాపార మెడికల్ దందాకు తెరలేపిందని, ఈ నేపథ్యంలో ఇటీవల కాలంలో కిడ్నీ అక్రమ మార్పిడిలు,చర్మ సంబంధిత సర్జరీలు, బ్లడ్ అక్రమ దందాలు, నకిలీ డాక్టర్ల సేవలు, ప్రైవేట్ డయాగ్నోస్టిక్ సెంటర్ల విచ్చలవిడి దోపిడీలు




తారాస్థాయికి చేరాయని వారు ఆరోపించారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కాసుల కక్కుర్తికి అలవాటు పడి మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారని ధ్వజమెత్తారు. అందుకే ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని ఎద్దేవా చేశారు. రెండు రోజుల క్రితం రంగారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న సరూర్ నగర్ అలకనంద మల్టీ స్పెషలిటీ ఆసుపత్రి లో కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు అక్రమంగా నిర్వహిస్తున్నారని, గోప్యంగా ఒక వ్యక్తి సమాచారం తో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి సీజ్ అనే పేరిట తాత్కాలిక చర్యలు తీసుకున్నారన్నారు. కానీ, సదరు ఆసుపత్రి కేవలం 9 పడకలకు మాత్రమే అనుమతి పొంది, 32 పడకల ఆస్పత్రిగా చెలామణీ అవుతూ అక్రమంగా నడుస్తున్నా, అనుమతులు లేకున్నా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఎందుకు ముందే చర్యలు తీసుకోలేదో సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అందుకు, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలకు ప్రత్యక్ష ఊడిగం చేస్తున్నారనే ఆరోపణలు వాస్తవమని ప్రజలు గమనించాలని అన్నారు. అదే విధంగా డయాగ్నొస్టిక్ సెంటర్లు, ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యాల మధ్య లోపాయికారి ఒప్పందం చేసుకొని కమిషన్లకు కక్కుర్తి పడి సామాన్య జనాల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రం లోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సదుపాయాలను మరింతగా వేగవంతం చేయాలని, అన్ని రకాల డయాగ్నోస్టిక్ సేవలను పేషెంట్ లకు అందుబాటులో ఉంచుతూ, త్వరితగతిన పరీక్షల రిపోర్టులు ఇవ్వాలని, ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, అన్ని ఆసుపత్రులలో అన్ని రకాల మందుల కొరత లేకుండా అందించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక విభాగం ఏర్పాటు ద్వారా రాష్ట్రమంతటా ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రిలపై దాడులు చేపట్టాలని, అనుమతులు లేకుండా నడుస్తున్న వాటిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలకు పిలుపుఇస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.సత్య ప్రసాద్, శ్రీమాన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ మహమూద్, పి.శివ కుమార్, మజీద్ అలీఖాన్, మధు, కళ్యాణ్, అనీల్ కుమార్, శేఖర్, వీరేశ్, భాను, సంజయ్, నగేష్,శివ కుమార్, జెట్టి శ్రీనివాస్, వంశీ,గణేష్ లతో పాటు 20మంది పాల్గొన్నారు.

# సాయుధ పోరాటంతో ఆంగ్లేయుల్లో దడ పుట్టించిన యోధుడు సుభాష్ చంద్రబోస్

## జయంతి కార్యక్రమంలో బీజేపి నాయకులు



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. స్వాతంత్ర సమర యోధులు, సాయుధ పోరాట వీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అనుసరించిన సాయుధ పోరాటం భారత దేశం స్వాతంత్ర సాధనలో ముఖ్య భూమికగా నిలిచిందని బీజేపి నాయకులు గుర్తు చేశారు. సుభాష్ చంద్రబోస్ జయంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని కామలం పార్టీ రహ్మత్‌నగర్ డివిజన్ అధ్యక్ష్యులు తంగెళ్ళపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం కన్వీనర్ కుంబాల గంగరాజు పార్టీ నేతలతో కలిసి సుభాష్ చంద్రబోస్ చిత్ర పఠానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఇతర నేతలు అహింసావాదంతో స్వాతంత్ర సమరం చేస్తుంటే ఇంకో ప్రక్క సాయుధ పోరాటం ద్వార ఆంగ్లేయుల గుండెల్లో దడ పుట్టించిన పోరాట యోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడుతూ చంద్రబోస్ అమర్‌రహే అంటు నినాదాలు చేశారు. బ్రహ్మశంకర్‌నగర్ కూడలిలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపి పార్టీ నగర అధికార ప్రతినిధి కొలను సత్యనారాయణ, నేతలు మల్లేష్ గుప్త, సంజీవ్, లక్ష్మీ, షేరా ఆలం, రామకృష్ణ , రాకేష్ యాదవ్, మహేష్ , శ్యామ్, అహ్మద్, రమేష్ రెడ్డి, నర్సింహులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ లాటరీలో విప్లవాత్మక మార్పులకు యుటిలిటీ లిమిటెడ్-రితి గ్రూప్ భాగస్వామ్యం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారతదేశంలో ఆన్లైన్ లాటరీ టికెట్ మార్కెట్ను పునర్నిర్వచించడానికి ఎం.వో.ఎస్ యుటిలిటీ లిమిటెడ్ తన అనుబంధ సంస్థ ఎం.వో.ఎస్ లాగ్ కనెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా రితి స్పోర్ట్స్ గ్రూప్ అనుబంధ సంస్థ స్పేస్మంత్ర సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్తో భాగస్వామ్యాన్ని ప్రకటించింది.ఈ ఒప్పందం ఆన్లైన్ లాటరీ టిక్కెట్ల మార్కెటింగ్, అమ్మకాల కోసం ఎం.వో.ఎస్ లాగ్ కనెక్ట్ను మాస్టర్ మార్కెటింగ్ ఏజెంట్గా నియమిస్తుంది. ఈ ప్రాజెక్ట్ డిజిటల్ ఇండియా లక్ష్యాలను ముందుకు నడిపించడంతో పాటు పారదర్శకతను ప్రోత్సహిస్తుంది మరియు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుంది.గోవా ప్రభుత్వ లైసెన్స్ ఆధారంగా, గ్రేట్ గోవా గేమ్స్ సాంకేతికత ఆధారిత కాగితరహిత ఆన్లైన్ లాటరీ టిక్కెట్ అమ్మకాలను నిర్వహించి, లాటరీ పరిశ్రమలో కొత్త ప్రమాణాలను ఏర్పరచనుంది. ఈ భాగస్వామ్యంపై ఎం.వో.ఎస్ యుటిలిటీ లిమిటెడ్ ఛైర్మన్ చిరాగ్ షా మాట్లాడుతూ, ఆన్లైన్ లాటరీలను మరింత అందుబాటులోకి తీసుకురావడం మా లక్ష్యం, అన్నారు. రితి గ్రూప్ ఛైర్మన్ అరుణ్ పాండే, సాంకేతికత ద్వారా పారదర్శకత, ప్రాప్యతను మెరుగుపరచడమే మా ఉద్దేశం, అని పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యం ఎం.వో.ఎస్ యుటిలిటీ లిమిటెడ్ ఆదాయం, లాభదాయకత వృద్ధికి దోహదం చేస్తుందని భావిస్తున్నారు.

# యువతకు స్ఫూర్తి నేతాజీ : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: స్వాతంత్ర్య పోరాట యోధుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ యువతకు స్ఫూర్తిగా నిలిచారని మౌలా లి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ అన్నారు.గురువారం దీన్ దయాళ్ నగర్ లోని సెయింట్ మార్క్స పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరిం చుకుని ఆయన చిత్రపటానికి కార్పొరేటర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించా రు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావే శంలో కార్పొరేటర్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ..నాకు రక్తం ఇవ్వండి..నేను మీకు స్వేచ్ఛనిస్తాను అని యువత మకు పిలుపునిచ్చారన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటుతో అప్పటి యువకుల్లో ఉత్సాహాన్ని నింపి, స్వాతంత్ర్య ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసిన నేతాజీ అందరికీ మార్గ దర్శి అన్నారు. భావితరాల హృదయాల్లో దేశభక్తిని పెంపొందించిన మహోన్నత యోధు డు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని, ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య పోరాటంలో అలుపెరగని పోరా టం చేశారని ఆయన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నేరేడ్ మెట్ ఎస్ఐసైదులు, బీజేపీ నాయకులు ఉడుత నవీన్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రహదారులపై బాధ్యతగా వ్యవహరించండి

## -ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ సైదులు




అమీర్పేట,మేజర్ న్యూస్: వాహనదారులు పాదచారులు రహదారులపై బాధ్యగా వ్యవహరించాలని ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ సైదులు సూచించారు.జాతీయ రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా రహదారి నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు కౌన్సిలింగును గురువారం నిర్వహించారు.హెల్మెంట్ లేకుండా ప్రయాణించడం,మైనర్లు వాహనాలను నడపడం,స్పీడ్ డ్రైవింగ్,నిర్లక్ష్యంగా వాహనాలను నడపడం వల్ల కలిగే నష్టాలను వారికి వివరించారు.వాటికి అనుబంధమైన ప్రమాదాల వీడియోలను వారికి చూపించారు.అనంతరం వారికి చలాన్లను విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ సైదులు మాట్లాడుతూ రహదారి నిబంధనలను పాటించడం ద్వారా తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని చెప్పారు.తద్వారా కుటుంబ సభ్యులకు బాధ కలగకుండా చూడొచ్చని వివరించారు.సురక్షిత ప్రయాణం కోసం ప్రతి వాహదానరుడు రహదారిపై బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది తదితరులున్నారు.

# తెలుగు సినీ దర్శకుడు రమేశ్ కృష్ణ అదృశ్యం

## ఈ నెల 4న ఇంటి నుంచి బయటకు వెళ్లిన రమేశ్ కృష్ణ



మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన రమేశ్ కృష్ణ భార్య

మియాపూర్,మేజర్ న్యూస్ : తెలుగు సినీ దర్శకుడు ఓం రమేశ్ కృష్ణ (46) అదృశ్యమయ్యారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మియాపూర్ లోని ఫ్రెండ్స్ కాలనీలో నివాసముంటు దర్శకుడు ఓం రమేశ్ కృష్ ఈ నెల 4వ తేదీన ఆయన ఇంటి నుంచి బయటకు వెళ్లారు. ఇంతవరకు తిరిగి రాకపోయేసరికి రమేశ్ కృష్ణ భార్య శ్రీదేవి మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎంత వెతికినా తన భర్త ఆచూకీ దొరకలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.ఇండస్ట్రీలో రమేశ్ తో పని చేసిన వారిని, ఆయన స్నేహితులను విచారిస్తున్నారు.

# క్యాన్సర్ హాస్పిటల్ కి సోనోసైట్ అల్ట్రా సౌండ్ స్కానింగ్ సిస్టం అందించిన ఎల్ఐసి

▶▶ ఎల్ఐసి గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో 80 లక్షల రూపాయల విలువైన అత్యాధునికమైన ▶▶ సోనోసైట్ అల్ట్రా సౌండ్ స్కానింగ్ సిస్టం, మినీ బాక్స్ ఒడీసీఎల్ఓ (పల్మనరీ ఫంక్షనల్ టెస్టింగ్ పరికరం) ▶▶ వ్యాధి నిర్ధారణ పరికరములను ఆరోగ్యశ్రీ రోగుల కోసం అందుబాటులోనికి తెచ్చిన ▶▶ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్సిస్టిట్యూట్ లో అత్యాధునికమైన సోనోసైట్ అల్ట్రా సౌండ్ స్కానింగ్ సిస్టం, మినీ బాక్స్ ఒడీసీఎల్ఓ(పల్మనరీ ఫంక్షనల్ టెస్టింగ్ పరికరం) అనే వ్యాధి నిర్ధారణ పరికరములను ఆరోగ్యశ్రీ రోగుల కోసం అందుబాటులోనికి తీసుకొని వచ్చింది. సుమారు 80 లక్షల రూపాయల విలువ కలిగిన ఈ రెండు వ్యాధి నిర్ధారణ పరికరముల ఏర్పాటు కోసం ఎల్ఐసి గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ వారు నిధులను అందజేశారు. వీటి ద్వారా ఆరోగ్యశ్రీ రోగులకు పరీక్షల కోసం వేచి చూసే సయమం తగ్గడమే కాకుండా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడానికి వీలవుతుంది. ఈ రెండు వ్యాధినిర్ధారణ వ్యవస్థలను నేటి మధ్యాహ్నం జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో శ్రీ కృష్ణ కుమార్, ఎక్జిక్యూటివ్ డైరెక్టర్, ఎల్ఐసి గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ వారు శ్రీ జెయస్ ఆర్ ప్రసాద్, ట్రస్టు బోర్డు సభ్యులు, బసవతారకం హాస్పిటల్ వారి సమక్షంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సీఈఓ డా. కె కృష్ణయ్య, , ఎల్ఐసి రీజనల్ మేనేజర్, రామయ్య హాజరైనారు. వీటిని ప్రారంభించిన అనంతరం ముఖ్య అతిథులు వాటి సహాయంతో రోగులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఎలా చేస్తారనే విషయంలో సిబ్బంది ప్రత్యేక డెమో చేసి చూపించారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణ కుమార్, ఎక్జిక్యూటివ్ డైరెక్టర్, ఎల్ఐసి గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ వారు మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలలో షుమారు 165 కు పైగా మంచి కార్యక్రమాలను ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వారు చేస్తున్న క్యాన్సర్ పై పోరాటంలో భాగస్వామ్యం కావడం పట్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు. తాము అందించిన పరికరాలు ఎందరో పేద రోగులకు త్వరితగతిన చికిత్స అందించడానికి దోహదపడుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జెయస్ ఆర్ ప్రసాద్, ట్రస్టు బోర్డు సభ్యులు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో క్యాన్సర్ రోగులకు తాము అందిస్తున్న సేవలను పలువురు ప్రశంసిస్తున్నారని తెలిపారు. ఎప్పటికపుడు రోగులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి ముందుకు వచ్చిన ఎల్ఐసి వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అలానే హాస్పిటల్ కు సహాయం అందిస్తున్న దాతలందరికీ పేరు పేరునా ధన్యవాదములన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ కుమార్, ఎక్జిక్యూటివ్ డైరెక్టర్, ఎల్ఐసి గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్, జెయస్ ఆర్ ప్రసాద్, ట్రస్టు బోర్డు సభ్యులు, డా. టియస్ రావు, డా.ఫణికోటేశ్వర రావు లతో పాటూ పలువురు వైద్యులు, వైద్యేతర సిబ్బంది మరియు ఎల్ఐసి కు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల అగ్రహాన్ని చవి చూస్తున్న, కాంగ్రెస్. గందరగోళంగా గ్రామ సభలు : పి.వి.రాజేశ్వర్ రావు

హైదరాబాద్ / మేజర్ న్యూస్ : ప్రజల ఆగ్రహాన్ని చవిచూస్తున్న కాంగ్రెస్ పార్టీ, తాను ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ఛతికిల పడిందని, భారత జాతీయ లోక్ దళ్ పార్టీ, జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు. పుల్లూరు వెంకట తాజేశ్వర్ రావు విమర్చించారు. గురువారం కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రభుత్వం గ్రామ సభలు జరుపడం దేనికో ప్రజలు అర్థం కావడం లేదన్నారు. గ్రామ సభల పేరుతో ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం, రైతు ఋణ మాఫీ ఏమైందని, రేషన్ కార్డులు లేవు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో, అర్హులు అయిన పేదలు అనర్హులుగా మిగిలిపోయారని, అర్హత లేని వారు అర్హులుగా ఇళ్ళు దక్కించుకోవడం రేవంత్ సర్కార్ కే ఘనత దక్కిందని పుల్లూరు ఎద్దేవా చేశారు. గ్యాస్ సిలిండర్ సబ్సిడీ డబ్బులు నేటివరకు మహిళల కాతాల్లో జామకాలేదని గ్రామ సభల్లో మహిళలు నీలదీస్తుంటే ప్రజా ప్రతినిధులు సహనం కోల్పోయిన ప్రజల పై దురుసుగా ప్రవవర్తించడం సిగ్గు చెటన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు కేటాయింపులు పూర్తి తప్పుల తడక అని, తక్షణం జాబీతలను అర్హులతో పూర్తి చేసి ఇళ్ళు అందించాలని పీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ రాజ్యం లా రాష్ట్రం లేదని, ఇష్టరాజ్యం లా ఉందని చురకంటించారు. ప్రశ్నిస్తే కేసులు, పోలీసులతో దాడుల తో వాస్తవాన్ని కప్పిపుచొచ్చని ప్రభుత్వం భావిస్తే తన గొయ్యి తానే తవ్వుకున్నట్లు అవుతుందని పుల్లూరు హితవు పలికారు.



# కల్లుగీత వృత్తి పైన గ్రామ అభివృద్ధి కమిటిల దాడులు ఆపాలి

**గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాలనారాయణ గౌడ్ డిమాండ్**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :రాష్ట్రంలోనీ వివిధ గ్రామాల్లో గీత వృత్తి , గీత కార్మికులపైన గ్రామాభివృద్ధి కమిటీల దాడులు , బహిష్కరణలు ఎక్కువ అయ్యాయని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించుకొని గీత వృత్తిని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సంఘం ముఖ్య నాయకుల సమావేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నం నారాయణ గౌడ్ గారి ఆధ్వర్యంలో నగరంలోని రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు పలు తీర్మానాలను ఆమోదించి ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామలలో జరుగుతున్న గ్రామాభివృద్ధి కమిటీ (వి డి సి ) ల జులుంను గీత వృత్తి పైన వెంటనే రద్దు చేయాలని కోరారు. నిజామాబాదు, ఆదిలాబాద్ జిల్లాలో వీడిసిల ఆగాడాలు మితిమీరి పోయాయని, గీత వృత్తిదారుల జోలికి వస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానీ కి విజ్ఞప్తి చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ మీద ఏర్పాటు చేసి స్మృతి వనం ఏర్పాటు చేయాలని అన్నారు.జనగామ జిల్లాను సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేయాలి,కొకా పేట లో గౌడ ఆత్మ గౌరవ భవన నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు బబ్బురి బిక్షపతి గౌడ్ ,అధికార ప్రతి నిది పంజాల నర్సింహా గౌడ్,రాష్ట్ర నాయకులు బండి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా... నారా లోకేష్ జన్మదిన వేడుకలు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు గురువారం మల్కాజిగిరిలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. సఫిల్ గుడా చౌరస్తాలోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ కోఆర్డినేట ర్లు, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం అడ్ హాక్ కమిటీ మెంబర్స్ వగ్గు చంద్రశేఖర్ రావు, కరణం గోపి, పిట్ల రామకృష్ణ ముది రాజ్, బిగుళ్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు గుంటి భీమ్ రాజ్, ఎస్.రమేష్, బుర్ర రాజు గౌడ్, సోమశేఖర్, నరసమ్మ, సుమన్ బాబు, సుందర్, లక్ష్మణ్, ఈశ్వర్, శ్రీనివాస్, భాస్కరా చారి, ఆత్మకూరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## శరీర దారుఢ్యానికి జిమ్ములు దోహదపడతాయి : కార్పొరేటర్ ధర్పల్లి





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : లింగోజిగూడా డివిజన్ పరిధిలోని అధికారి నగర్ కాలనీ లో 10లక్షల రూపాయలతో జిహెచ్ఎంసి ఏర్పాటు చేసిన "ఓపెన్ జిమ్" ని కాలనీ ప్రజలతో ప్రారంభించిన జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిమ్ములు శారీర దారుడ్యానికి దోహదపడతాయన్నారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఓపెన్ జిమ్ములను సద్వియోగపరచుకొని చక్కటి ఆరోగ్యాన్ని కలిగి ఉండటం శ్రేయస్కరమన్నారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రైవేట్ జిమ్ లకు వెళ్లాలంటే ఎంతో ఖర్చుతో కూడుకున్న పని అని తెలిపారు.వాటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ద్వారా మీ కమ్యూనిటీ హాల్ లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగింది అని పేర్కొన్నారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా రోజుకు కనీసం అరగంట సేపు వ్యాయామం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్ గౌడ్,గౌస్, మహేశ్వరి, నరేష్, భాను, శివ,వినోద్ కాలనీ సభ్యులు మైసయ్య , దశరథ్, మహేందర్, జంగయ్య ,యాదగిరి, యాదమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## సేవలకు చిరునామాగా నిలుస్తున్న కౌటికే విఠల్ - ఉచిత భోజనం అందచేసేది వినూత్నమైనదే కాదు ,ఆకలి తీర్చే గొప్ప సేవ



హైదరాబాద్, మేజర్ న్యూస్ : తన పాలసీదారుల పుట్టినరోజులను వినూత్నంగా జరపడం భారతీయ జీవిత బీమా సంస్థ చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ కౌటికె విఠల్ కే ప్రత్యేకతగా నిలుస్తోంది. తన విలువైన పాలసీదారుడు అనంత్ నకరికంటి పుట్టినరోజు సందర్భంగా, కౌటికె విఠల్ గురువారం హైదరాబాద్ బసవతారకం ఆసుపత్రి వద్ద వెయ్యి మందికి ఉచితపంక్తి భోజనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి రోగుల కుటుంబ సభ్యులు, స్థానికంగా ఆకలితో ఉన్నవారికి ఆహార సేవలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదుపల్లి రవి గుప్తా హాజరై, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ, ఇప్పటి వరకు వ్యాపారంలో ఖాతాదారులకు విలువనిచ్చే దృక్పథం చూశాం కానీ జీవిత బీమా రంగంలో ఒక చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ తన పాలసీదారుల పుట్టినరోజును ఇలా ప్రజలకు ఆహార దానం రూపంలో జరపడం ఎంతో వినూత్నమైన విషయం. ఇది వినటమే కాక, చూడడం కూడా చాలా స్ఫూర్తిదాయకం, అన్నారు ఈ సందర్భంగా కౌటికె విఠల్ మాట్లాడుతూ," అనంత్ తన ఆలోచనా శక్తితో చిన్న వయసులోనే గొప్ప వ్యాపారవేత్తగా ఎదిగారు. ఆయన యువత కు ఆదర్శప్రాయుడు, వారి వ్యాపార దృక్పథం ఎంతో ప్రత్యేకమైనది. జీవిత బీమా ఏజెంట్ గా ఆయన నన్ను ఎంచుకోవడం నా అదృష్టం,"విఠల్ పేర్కొన్నారు.నా విలువైన ప్రతి పాలసీదారుడి పుట్టినరోజు ఇదే విధంగా వెయ్యి మందికి భోజనాలు అందించి, వారి ఆరోగ్య సుఖాలను కోరుతూ సేవలు అందించడమే నా లక్ష్యం అని, భోజనం చేసిన వారు వారి దీవెనలు తప్పకుండా అందిస్తారని అన్నారు.



# హామీల అమలులో ప్రభుత్వం విఫలం : మేకల కావ్య

● వార్డు సభలో అధికారులను నిలదీసిన ప్రజలు ● ఎన్ని సార్లు దరఖాస్తు చేసుకోవాలని ప్రశ్నించిన లబ్ధిదారులు

● అనర్హులను లబ్ధిదారులుగా గుర్తించడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన మేకల కావ్య




జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ తొలి మేయర్ మేకల కావ్య ఆరోపి ంచారు. గురువారం 15వ డివిజన్‌లో నిర్వహించిన వార్డు సభలో ఆమె ముఖ్య అతిధిగా హాజరైనారు. ప్రభుత్వం ప్రవేశపె ట్టిన సంక్షేమ పథకాల లబ్ధిదారు లను గుర్తించేందుకు డివిజ న్‌లలో ప్రారంభించిన వార్డు సభలు రెండోరోజు గరం గరంగా సాగాయి. అధికారులపై ప్రజలు ప్రశ్నల వర్షం కురిపించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అనర్హులను లబ్దిదారులుగా గుర్తించారని, ఎన్ని సార్లు దరఖాస్తు చేసుకోవాలని, పేదలకు న్యాయం జరగడం లేదని అధికారులను నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు గడుస్తున్న ఏఒక్క హామీని అమలు చేయలేదని మండిపడ్డారు. ప్రజలకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈకార్యక్ర మంలో కమిషనర్ డాకు నాయక్, మున్సిపల్ అధికారులు, పోలీసు సిబ్బంది, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్






అల్లాపూర్, మేజర్‌న్యూస్ : నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఇలంబర్తిని మర్యాదపూర్వకంగా కలిసి డివిజన్ పరిధిలోని ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అల్లాపూర్ డివిజన్ పరిధిలోని చాలా పనులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పూర్తి చేయాలని కోరారు. ప్రధానంగా నూతనంగా మరియు మెయింటెనెన్స్ వీధి దీపాల లోపం ఉందని దోంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సఫ్దార్ నగర్ ఇ బ్లాక్‌లో తాగు నీటి సమస్యతో ప్రజలు అల్లాడుతున్నారని, భూగర్భ డ్రైనేజీ లేక దోమలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. శివాజీనగర్, వివేకానంద నగర్, పద్మావతినగర్, అల్లాపూర్, సర్వేనంబర్ 18, గాయత్రీనగర్, రాజీవ్‌గాంధీ నగర్, రామారావునగర్, హరినగర్‌లలో నూతనంగా కమ్యునిటీ హాల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. పలు బస్తీల్లో నూతనంగా సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే సర్వేనెంబర్ 18లో మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ నిర్మించాలని అన్నారు. రాజీవ్‌గాంధీ నగర్ ముస్లిం గ్రేవ్‌యార్డ్‌ను ఆధునిక వసతు తో ఏర్పాటు చేయాలని కోరారు. సర్వేనంబర్ 18లో ఓపెన్ ల్యాండ్‌కు కాంపౌండ్ వాల్ నిర్మించాలని కోరారు. డివిజన్ పరిధిలోని అభివృద్ధికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకుని వెళ్లి పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

# విజయవంతమైన జిల్లా స్థాయి జీవశాస్త్ర ప్రతిభా పాటవ పరీక్ష

● అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులు ● విజేతలకు బహుమతుల అందజేత

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ బయోసైన్స్ ఫోరం రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జడ్‌పిహెచ్‌ఎస్ సాహెబ్‌నగర్ వేదికగా గురువారం జరిగిన జిల్లా స్థాయి జీవశాస్త్ర టాలెంట్ పరీక్ష విజయవంతంగా ముగిసింది. తెలుగ మీడియం, ఇంగ్లీష్ మీడియం, మోడల్ స్కూల్ రెసిడెన్షియల్ స్కూల్స్ మూడు విభాగాలలో పరీక్షను నిర్వహించగా రంగారెడ్డి జిల్లా 27 మండలాల నుంచి అత్యధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. 30 బహుల ఐచ్చిక ప్రశ్నలతో 45 నిముషాల సమయంతో నిర్వహించబడ్డ ఈ పరీక్షలో విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన చూపి ఉత్తమ మార్కులను సాధించి వివిధ స్థానాలలో నిలిచారు. రంగారెడ్డి జిల్లా బయో సైన్స్ ఫోరం అధ్యక్షులు రావుల రాజ మల్లేష్ అధ్యక్షతన నిర్వహించిన ముగింపు సభలో పాల్గొన్న వక్తలందరు నిత్య జీవితంలో జీవశాస్త్రం యొక్క ప్రాముఖ్యతను పర్యావరణ సంరక్షణలో విధ్యార్థుల పాత్రను విడమర్చి వివరిస్తూ విధ్యార్ధులందరూ జీవశాస్త్రాన్ని ఇష్టంతో చదివి డాక్టర్లు, వ్యవసాయ శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆశీర్వదించారు. ముగింపు సభకు ముఖ్య అతిథులుగా జిల్లా సైన్సు అధికారి వై. శ్రీనివాస్‌రావు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిధర్, డిసిఈబి సెక్రటరీ జనరల్ అరుణ్ సార్, స్తానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దినేష్, రాధాక్రిష్ణరెడ్డ, బయోసైన్స్ ఫక్షరం రంగారెడ్డి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పనమల ఆంజనేయులు, క మిటి సభ్యులు,జిల్లా వ్యాప్తంగా ఉన్న గైడ్ టీచర్లు, విద్యార్ధిని విద్యార్దులు పాల్గొన్నారు. జిల్లా స్థాయి విజేతలుగా తెలుగు మీడియం విభాగంలో మొదటి బహుమతి కె. వైష్ణవి



జిడ్‌పిహెచ్‌ఎస్ ఇర్విన్, రెండవ బహుమతి ఎస్ శ్రీజ జడ్‌పిహెచ్‌ఎస్ తిమ్మాపూర్, మూడవ బహుమతి ఎ శ్రోహిత్ జడ్‌పిహెచ్‌ఎస్ ఇర్విన్, ఇంగ్లీష్ మీడియం విభాగంలో మొదట బహుమతి ఆర్ తరుణ్ జడ్‌పిహెచ్‌ఎస్ ఆరుట్ల, రెండవ బహుమతి పి. కార్తీక్ జడ్‌పిహెచ్‌ఎస్ గణేష్‌నగర్, మూడవ బహుమతి సిహెచ్ అఖిలేష్ జడ్‌పిహెచ్‌ఎస్ ఆరుట్ల, మోడల్ స్కూల్ అండ్ రెసిడెన్షియల్ స్కూత్ విభాగంలో మొదటి బహుమతి ఎస్.కె ఆస్మ జిజిఎంఆర్ఎస్ హయత్‌నగర్, రెండవ బహుమతి ఏ. గణేష్‌చంద్ర ఎంజిబిపి బాట సింగారం, మూడవ బముమతి కె. కీర్తన జిజిఎంఆర్ఎస్ హయత్‌నగర్‌లు సాధించినట్లు రంగారెడ్డ జిల్లా సైన్సు అధికారి వై. శ్రీనివాస్‌రావు తెలిపారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు





సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారని ఎవరన్నా ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించకపోవడం అనేది అనుమానాలకు దారితీస్తోంది. ఎవరన్నా ఉన్నతాధికారులు అక్రమ నిర్మాణదారులతో కలిసిపోయారా లేక స్థానిక బ్రోకర్లకు భయపడుతున్నారా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఒకటి వారాసిగూడాలో పాత నిర్మాణంపైనే మల్లి అనుమతులు లేని నిర్మాణం, పార్సీగుట్ట మెన్ రోడ్డు ను ఆనుకొని పరిమితులు మించి నిర్మాణం, వీటికి అనుమతులిచ్చి అండగా నిలిచిన అధికారుల పైన కూడా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారులు, స్థానికులు, జీహెచ్ఎంసి మున్సిపల్ కమీషనర్ ను కోరుతున్నారు.

## సూర్య దిన పత్రిక క్యాలండర్‌ను ఆవిష్కరించిన సిటీ క్రైమ్ బ్రాంచ్ ఈఓడబ్ల్యు (ఎస్ఐసి) ఏసిపి కె.ఎం. కిరణ్‌కుమార్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః "సూర్య" దిన పత్రిక నూతన సంవత్సరం క్యాలండర్‌ను గురువారం ఉదయం బషీర్‌బాగ్‌లోని పాత పోలీస్ కమీషనర్ కార్యాలయంలోగల సి.సి.ఎస్.విభాగం క్రైమ్ బ్రాంచ్ ఈ.ఓ.డబ్ల్యు.(ఎస్.ఐ.సి.) ఏ.సి.పి. కెం.ఎం. కిరణ్‌కుమార్ ప్రత్యేకంగా సూర్య దిన పత్రిక సిటీ క్రైమ్ రిపోర్టర్ జి. శ్రీనివాస్‌జీతోకల్సి "సూర్య" దిన పత్రిక క్యాలండర్‌ను లాంఛనంగా ఆవిష్కరించారు. అనంతరం కె.ఎం. కిరణ్‌కుమార్ మాట్లాడుతూ సూర్య దినపత్రిక,బడుగు,బలహీన వర్గాలకు అనుకూలంగా,కుల వృత్తులకు పెద్దపీఠం వేసి,బి.సి.ల ఆదరణను చూరగొన్నది సూర్య దిన పత్రిక అని ఆయన కొనియాడారు. సూర్య దినపత్రిక ప్రారంభంఅయి 17 ఏళ్లుసైతం పూర్తి చేసుకుని,నేటికి, ప్రజల పక్షానే నిలుస్తూ,ప్రజా సమస్యలపై, ఉద్యోగ,కుల వృత్తుల సమస్యలను సూర్య దినపత్రికలో ప్రముఖంగా ప్రచురించి, అన్ని వర్గాల వారి ఆదరణను చూరగొనడం ఎంతో అభినందనీయమన్నారు. సూర్య దిన పత్రికను ఎంతో దిగ్విజయంగా నడుపుతున్న పత్రిక యాజమాన్యానికి,పత్రిక జర్నలిస్టులకు,సిబ్బందికి ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఏ.సి.పి. కె.ఎం.కిరణ్‌కుమార్ తెలిపారు.

## ఆర్‌కేహెచ్ కాలనీలో కార్పొరేటర్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్ కే హెచ్ కాలనీలో గురువారం కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ పర్యటించారు. ఈ సం దర్భంగా కాలనీలోని రోడ్ నెంబర్ 9లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పను లను ఆమె పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ..మౌలాలి డివి జన్ సమగ్రాభివృాఎద్ధికి తన శాయశక్తులా కృాఎషి చేస్తున్నానని తెలిపారు. మౌ లాలి డివిజన్ ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, దీనికి అన్ని కాలనీల ప్రజ లు తనకు సంపూర్ణ సహకారం అందించాలని కార్పొరేటర్ సునీత శేఖర్ యా దవ్ కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ పోశెట్టి, గుమ్మడి శ్రీని వాస్, మహదేవ్, జేఎన్ రావు, సుజాత, అలివేలు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ తన మొట్టమొదటి ఫుడ్‌స్టోరీస్ స్టోర్ ప్రారంభం




## వంటల వారసత్వాన్ని బంజారాహిల్స్‌లో కొనసాగింపు

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఫుడ్‌స్టోరీస్, మార్చి 2024లో ప్రారంభించబడిన సరికొత్త రుచినిచ్చే ఆహార అనుభవం, న్యూఢిల్లీలో తన మొదటి స్టోర్‌ను ప్రారంభించిన తర్వాత హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో రెండవ స్టోర్‌ను ప్రారంభించింది. ఈ అనుభవపూర్వకమైన ఆహార గమ్యం ఆహారం పట్ల మక్కువ ఉన్న, అత్యుత్తమ పదార్థాలు అనుభవాల కోసం నిరంతరం వెతుకుతూ, మంచి మరియు ఎక్కువ కాలం జీవించాలనే ఆశతో మంచి ఆహారాన్ని తినడం విలువను అభినందిస్తుంది. ఫుడ్‌స్టోరీస్ మల్టీ-ఛానల్ అనుభవాన్ని ప్యారిస్ ఆధారిత ఆర్కిటెక్చరల్ ఏజెన్సీ మల్లెర్బే రూపొందించింది, ఇది ప్రపంచంలోని డియోర్, మోయెట్-హెన్నెస్సీ, పారిస్ ఏరోపోర్ట్ మరియు గివెన్చీ వంటి అత్యంత విలాసవంతమైన బ్రాండ్‌ల కోసం అనుభవ కేంద్రాలను నిర్మించింది. ఫుడ్‌స్టోరీలు తమ సొంత వెబ్‌సైట్ ద్వారా అదే రోజు హోమ్ డెలివరీని అందిస్తాయి మరియు 4 గంటలలోపు ప్రపంచవ్యాప్తంగా 8000కి పైగా అత్యుత్తమ పదార్థాలను మీ ఇంటికి తీసుకురావడానికి శీఘ్ర-స్పందన వాట్సాప్ ఛానెల్‌ని అందిస్తాయి. "ఫుడ్‌స్టోరీస్‌లో, మా వినియోగదారులు నాణ్యతను రుచి చూడగలిగే అత్యుత్తమ ఉత్పత్తులను సోర్సింగ్ చేయడం మరియు సృష్టించడం ద్వారా మా వినియోగదారుల జీవన నాణ్యతను మెరుగుపరచడం మా లక్ష్యం అని మేము విశ్వసిస్తున్నాము. అత్యుత్తమ పెంపకందారులు, తయారీదారులతో కలిసి పని చేయడం ద్వారా ప్రపంచ ఆహార ప్రకృతి దృశ్యం యొక్క వైవిధ్యాన్ని జరుపుకుంటాము. అసాధారణమైన పదార్థాలను తీసుకురావడానికి మరియు ఫుడ్‌స్టోరీస్ షెల్ఫ్‌లకు ఉత్పత్తి చేయడానికి ఆధారం." ఫుడ్‌స్టోరీస్ సహ వ్యవస్థాపకుడు అప్పీ బియానీ చెప్పారు.

# మంత్రి జూపల్లి కృష్ణారావుని కలిసిన పట్నంలో పాలమూరు బిడ్డలు..



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్, టూరిజం, కల్చరల్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ని పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో నూతనంగా ఏర్పాటు చేసిన పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం కార్యాలయం ప్రారంభోత్సవం, సంస్థ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం సభ్యులు ఎం.ఎ. కరీమ్, గోపాస్ రవీందర్, గోపాస్ చంద్రశేఖర్, సంకి సత్యం, డి. కుర్మయ్య, బండి బంగారి, సాయన్న, డి. సత్యనారాయణ, ఆర్టీసీ ఆనంద్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళకు విశేష స్పందన





హయత్ నగర్, మేజర్ న్యూస్ః సమర్ధనం ట్రస్ట్, హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్తంగా గురువారం నిర్వహించిన మెగా జాబ్ మేళకు విశేషస్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో సమర్ధనం పాన్ ఇండియా ప్లేస్మెంట్ కో ఆర్డినేటర్ వీరభద్రం, కాలేజ్ ప్రిన్సిపల్ సురేశ్ బాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ జాబ్ మేళలో 19 ప్రముఖ కంపెనీలు, 110 మంది అభ్యర్థులు పాల్గొనగా, 35 మంది ఉద్యోగాలు పొందారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్-1 శ్రీనివాసరెడ్డి, ఫ్రైస్ ప్రిన్సిపాల్-2 ఇందిర, సమర్ధనం ట్రస్ట్ సమన్వయకర్త నల్లపు శ్రావణ్ కుమార్, కళాశాల అకడమిక్ కో ఆర్డినేటర్ నరసింహా, కెరీర్ గైడెన్స్ ప్లేసెంట్ సెల్ ఆఫీసర్ డా.దుర్గా ప్రసాద్, టీఎస్కేసీ కో ఆర్డినేటర్ మక్లా, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

### హైదరాబాద్‌లో తన నాల్గవ అత్యాధునిక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రారంభించడం ద్వారా

# భారతదేశంలో ఓమ్నికాన్ మరింత విస్తరిస్తోంది




హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఓమ్నికామ్ (NYSE: OMC) ఈరోజు హైదరాబాద్‌లో క్యాంపస్ ను ప్రారంభించడం ద్వారా తన గ్లోబల్ సొల్యూషన్స్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరించినట్లు ప్రకటించింది. ఏప్రిల్ 2024లో బెంగళూరు, చెన్నై మరియు గురుగ్రా మ్‌లలో ఓమ్నికామ్ క్యాంపస్‌లను ప్రారంభించిన తర్వాత ఇది జరిగింది. భారతదేశంలో కొనసాగుతున్న పెట్టుబడి, వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లో తన పాదముద్రను విస్తృతం చేయడం, దేశంలోని గొప్ప ప్రతిభను పెంచుకోవడం మరియు సంస్థ అంతటా క్లయింట్ సేవలను మరింత మెరుగుపరచడానికి నిరంతరం ఆవిష్కరణలను నడిపించడం అనే దాని పట్ల ఓమ్నికామ్ యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది.హైదరాబాద్ క్యాంపస్ ఓమ్నికామ్ యొక్క విస్తరిస్తున్న పాదముద్ర మరియు ప్రపంచ క్లయింట్ సొల్యూషన్స్ సామర్థ్యాలను అందిస్తుంది. మీడియా, టెక్నాలజీ, డిజిటల్ కామర్స్, మార్కెటింగ్ సైన్స్, మార్కెట్ పరిశోధన, సృజనాత్మక సేవలు మరియు వ్యాపార మద్దతు సేవలు వంటి రంగాలలో నైపుణ్యంతో, ఓమ్నికామ్ యొక్క గ్లోబల్ సొల్యూషన్స్ సెంటర్లు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మా ఏజెన్సీలకు మద్దతు ఇస్తాయి, మా క్లయింట్‌లకు మరింత విలువ మరియు సామర్థ్యాలను అందిస్తాయి.

ఓమ్నికామ్ యొక్క నాలుగు ఇండియా క్యాంపస్‌లు డైనమిక్ మరియు సహకార పని వాతావరణాలను అందించే కొత్తగా రూపొందించిన, అత్యాధునిక కార్యాలయాలను కలిగి ఉన్నాయి. మీడియా, డేటా మరియు విశ్లేషణలు, సృజనాత్మకత, డిజిటల్ వాణిజ్యం, మార్కెటింగ్ టెక్నాలజీ మరియు కృత్రిమ మేధస్సు వంటి నైపుణ్యం కలిగిన 5500 మందికి పైగా నిపుణుల బృందానికి ఇవి నిలయంగా ఉన్నాయి. ఈ ఎక్సలెన్స్ కేంద్రాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఓమ్నికామ్ ఏజెన్సీలకు శక్తినిస్తాయి మరియు వనరులను అందిస్తాయి, క్లయింట్‌లకు అసమానమైన విలువ మరియు సామర్థ్యాన్ని అందిస్తాయి.

అన్నాలెక్ట్ ఇండియా మరియు ఓమ్నికామ్ గ్లోబల్ సొల్యూషన్స్ సిఇఒ విశాల్ శ్రీవాస్తవ నొక్కిచెప్పారు, "కొత్త ఎక్సలెన్స్ కేంద్రంలో మా ఏకీకరణ అగ్రశ్రేణి ప్రతిభను ఉపయోగించుకోవడంలో మరియు అసాధారణమైన క్లయింట్ సేవలను అందించడానికి ప్రపంచ పరిష్కారాలకు మార్గదర్శకత్వం వహించడంలో ఓమ్నికామ్ యొక్క అచంచలమైన నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఈ అత్యాధునిక సహకార కేంద్రం మార్కెటింగ్ ల్యాండ్‌స్కేప్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి, ప్రతి మలుపులోనూ ఆవిష్కరణ మరియు శ్రేష్ఠతను నడిపించడానికి తెలివైన మనస్సులు కలుస్తూనే ఉంటాయి."క్రెడెరా ఇండియా జిడిసి సిఇఒ శ్రీ గౌరవ్ మాథుర్ మాట్లాడుతూ, "హైదరాబాద్‌లో ఓమ్నికామ్ విస్తరణ భారతదేశం యొక్క సాటిలేని ప్రతిభ మరియు ఆవిష్కరణ సామర్థ్యాన్ని హైలైట్ చేస్తుంది. క్రెడెరా ఇండియాలో, మా గ్లోబల్ నెట్‌వర్క్ కోసం పరివర్తన పరిష్కారాలను అందించడానికి అధునాతన సాంకేతికతలు మరియు సృజనాత్మక శ్రేష్ఠతను అనుసంధానించడం మాకు గర్వంగా ఉంది. హైదరాబాద్ యొక్క డైనమిక్ పర్యావరణ వ్యవస్థ మరియు నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్లయింట్‌లకు అసమానమైన విలువ మరియు ప్రభావాన్ని అందించగల మా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది."

ఓమ్నికామ్ గురించి ఓమ్నికామ్ (%NYSE:OMC%) డేటా-ప్రేరేపిత, సృజనాత్మక మార్కెటింగ్ మరియు అమ్మకాల పరిష్కారాలను అందించే ప్రముఖ ప్రొవైడర్. ఓమ్నికామ్ యొక్క ఐకానిక్ ఏజెన్సీ బ్రాండ్లు తమ క్లయింట్ల కోసం తెలివైన వ్యాపార ఫలితాలను అందించడంపై దృష్టి సారించిన పరిశ్రమలోని అత్యంత వినూత్న కమ్యూనికేషన్ నిపుణులకు నిలయంగా ఉన్నాయి.

# శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం పాలక మండలి ప్రమాణస్వీకారానికి హాజరైన సునీత మహేందర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ లోని మూసాపేట్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నూతన ఆలయ కమిటీ పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి సునీత మహేందర్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, ఆలయ కమిటీ చైర్మన్ తూము శ్రీహరి పటేల్ కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకరణ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఏ బ్లాక్, బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి ,తూము వేణు ,బాలాజీనగర్ డివిజన్అ ధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ ,బ్లాక్, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు, డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భక్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ నేటి తరానికి మార్గదర్శి ప్రేమ కుమార్...



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :స్వాతంత్ర పోరాటయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ నేటి తరానికి మార్గదర్శకంగా నిలిచాడని కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు.కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి జనసేన పార్టీ ఆఫీస్ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల్లో ముఖ్యంగా చెప్పుకునే పేరుల్లో సుభాష్ చంద్రబోస్ ఒకరని అన్నారు. తన పోరాట పట్టిన ,తెగువతొ దేశాన్ని కాపాడుకోవాలంటే అహింస ఒక్కటే మార్గం కాదు , పోరాటాలుకూడా చేయాలి అని అన్నారన్నారు. అనంతరం సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్. వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పి వెంకటేష్ , అడ్వైజర్ మన్నె యాదగిరి ఆధ్వర్యంలో మూసాపేట్లో ఏర్పాటుచేసిన సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ప్రేమ్ కుమార్ హాజరై సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన
పార్టీ నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, పసుపులేటి ప్రసాద్, పోలెబోయిన శ్రీనివాస్, పాదం సూర్య, అంజి, శంకర్ రావు, పులగం సుబ్బు, పూషడపు సురేష్ ,గోపి , నీరజ్ , మణికంత ,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు ఎండి సలీం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కలికోట శంకర్, పి.శ్రావణ్, బాలాజీ నగర్ డివిజన్ యువజన అధ్యక్షుడు ఎండి సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# స్టాండింగ్ కమిటీలో 13 అంశాలకు ఆమోదం

## నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి వెల్లడి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) :నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం 7వ స్టాండింగ్ కమిటీ సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం లో జరిగింది. కమిటీ సమావేశంలో 10అంశాలు, మూడు టేబుల్ ఐటమ్ లకు సభ్యులు ఆమోదించినట్లు మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... కార్పొరేటర్లు, అధికారులు సమన్వయంతో నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు అందించాలని మేయర్ కోరారు. ఈ సమావేశంలో కమిషనర్ ఇలంబర్తి, స్టాండింగ్ కమిటీ సభ్యులు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, ఫాహెద్ బిన్ అబ్దుల్ సమద్ బిన్ అబ్దత్, పొడవు అర్చన, మహమ్మద్ నజీర్ ఉద్దీన్, గౌస్ ఉద్దీన్ మహమ్మద్, మన్నె కవితా రెడ్డి, మహమ్మద్ రషీద్ ఫరాజుద్దీన్, ఉప్పలపాటి శ్రీకాంత్, సబీహా బేగం, ఆవుల రవీందర్ రెడ్డి, చింతల విజయ్ శాంతి, కంది శైలజ, అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, నళిని పద్మావతి, గీతా రాధిక, చంద్రకాంత్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, సత్యనారాయణ, సుభద్రాదేవి, సరోజ, పంకజ, యాదగిరి రావు, రఘు ప్రసాద్, ఈ.ఎన్.సి భాస్కర్ రెడ్డి, సీ.ఈ కోటేశ్వరరావు, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, రవికిరణ్, వెంకన్న, ఉపేందర్ రెడ్డి, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, ఎస్టేట్ ఆఫీసర్ ఉమా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

**స్టాండింగ్ కమిటీలో ఆమోదించిన అంశాలు**

గుల్మోహర్ పార్కు జంక్షన్ నుండి వయ తారా నగర్ మీదుగా బి.హెచ్.ఇ.ఎల్ జంక్షన్ వరకు మరియు రైల్వే క్రాసింగ్ లింగంపల్లి నుండి 1100 మీటర్ల పొడవు రోడ్డు విద్యాణిజేతన్ స్కూల్ నుండి గల్మోహర్ జంక్షన్ వరకు 30 మీటర్లు, 36 మీటర్ల వెడల్పుతో రోడ్డు విస్తరణ 227 ఆస్తుల సేకరణకు ప్రభుత్వ అనుమతి కోసం కార్పొరేషన్ ద్వారా సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం.

★ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నేషనల్ హైవే 44 పైనా ఆరు లేన్ల గ్రేడ్ సపరేటర్ కు డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎక్స్ ప్రెస్ వే గా నామకరణం చేయుటకు కమిషనర్ యాక్షన్ తీసుకొనుటకు ప్రభుత్వం కార్పొరేషన్ కు సిఫార్సు ను కమిటీ ఆమోదం.

★ కేబీఆర్ పార్కు పరిసర ఎంట్రన్స్ పాయింట్స్ వద్ద ఫైబర్ మరియు సిమెంట్ కుండి లతో పూల మొక్కల తో గ్రీనరీ కోసం సి.ఎస్.ఆర్ పద్ధతిన ఏర్పాటు చేసి నిర్వహించుటకు మెస్సర్స్ క్రియేటివ్ థాట్స్ మీడియా హైదరాబాద్ వారికి మూడేళ్ల పాటు నిర్వహించుటకు ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ ఎం.ఓ.యు చేయుటకు కమిటీ ఆమోదం. ★ చార్మినార్, ఖైరతాబాద్, కూకట్ పల్లి, శేరిలింగంపల్లి జోన్లలో 2025 సంవత్సరానికి గాను ఆరు డి-సిల్టింగ్ పనుల కోసం రూ. మొత్తం 2231.75 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న 6 డి సిల్టింగ్ పనులలో చార్మినార్ జోన్ లలో 1233 లక్షల తో 3 పనులు చార్మినార్ జోన్ లో, ఖైరతాబాద్ జోన్ లో 379..15 లక్షల వ్యయం తో అదేవిధంగా కూకట్ పల్లి జోన్ లో 315. లక్షలు శేరిలింగంపల్లి జోన్ లో 305 లక్షల వ్యయంతో చేపట్టేందుకు పరిపాలన అనుమతి తో పాటు టెండర్ పిలువడానికి ఆలస్య నివారణకు రాటిఫికేషన్ కమిటీ ఆమోదం.

★ చార్మినార్, ఖైరతాబాద్, సికింద్రాబాద్ జోన్లలో 2025 సంవత్సరానికి గాను మూడు డి-సిల్టింగ్ పనుల కోసం రూ. 697.85 లక్షల లలో ఒక పని చార్మినార్ జోన్ లో 229. 95 లక్షలు ఖైరతాబాద్ జోన్ లో 264.30 లక్షలు సికింద్రబాద్ జోన్ లో 203.60 లక్షల చేపట్టే దిసిల్టింగ్ పనులకు పరిపాలన అనుమతితో పాటు ఈ ప్రైక్రూర్మెంట్ ద్వారా టెండర్ వేయుటకు కమిటీ ఆమోదం.

★ (ఏ) గతంలో సి.ఆర్.ఎం.పి ఫేజ్ -1 కింద చేపట్టిన పనులకు కొనసాగింపుగా సి.ఆర్.ఎం.పి ఫేజ్-2 కింద 744.22 కిలోమీటర్ల రోడ్డు నిర్వహణ కోసం జోన్ వైస్ ప్యాకేజీలతో 2025 నుండి 2030 కాలానికి ఐదు సంవత్సరాల పాటు రూ. 2491 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదించిన పనులు చేపట్టడానికి గతంలో ఉన్న టెర్మ్స్ అండ్ కండిషన్ ప్రకారంగా బడ్జెట్ కేటాయింపు కోరుట.

(లేదా) ★ (బి) సి.ఆర్.ఎం.పి ఫేజ్-2 కింద 2025-30 ఐదు సంవత్సరాల కాలానికి రూ. 3828 కోట్ల అంచనా వ్యయంతో 1142.54 కిలోమీటర్ల కొత్త రోడ్ల అభివృద్ధి కోసం పరిపాలన అనుమతితో పాటు టెండర్ ప్రాసెస్ చేయుటకు కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వానికి సిఫార్సు చేయుటకు కమిటీ ఆమోదం.

★ లాలాపేట్ ఫ్లైఓవర్ నుండి మౌలాలి ఫ్లైఓవర్ వరకు 100 ఫీట్ల రోడ్డు విస్తరణ కొరకు మంజూరైన రూ.3 కోట్లకు అదనంగా అయిన రూ.1.30 కోట్లకు రివైజ్డ్ పరిపాలన అనుమతికి కమిటీ ఆమోదం.

★ హైదరాబాద్ ఇన్నోవేటివ్ ట్రాన్స్ఫర్మేటివ్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ (హెచ్-సిటీ) కింద ఫ్లైఓవర్, అండర్ పాస్ నిర్మాణాలకు 7032 కోట్ల వ్యయంతో చేపట్టే పనుల కోసం ప్రభుత్వ ఆమోదం కోసం సిఫార్సు కు కమిటీ ఆమోదం అందులో (ఎ) ప్యాకేజీ 1 ద్వారా జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ జంక్షన్ కేబీఆర్ పార్కు ఎంట్రెన్స్ జంక్షన్ మరియు ముగ్గా జంక్షన్ వద్ద స్టీల్ ఫ్లైఓవర్ మరియు అండర్ పాస్ నిర్మాణానికి రూ. 580 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టడానికి ప్రతిపాదించడమైనది.

(బి) రోడ్ నెం.45 జంక్షన్ ఫిల్మం నగర్ జంక్షన్, మహారాజా అగ్రసేన్ జంక్షన్ మరియు క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ వద్ద స్టీల్ ఫ్లైఓవర్ మరియు అండర్ పాస్ నిర్మాణాల కోసం రూ. 510 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదించబడింది. (సి) హెచ్-సిటీ ప్రాజెక్టు కింద రూ. 5942 కోట్ల వ్యయంతో 23 పనులు చేపట్టడానికి ప్రతిపాదించబడింది. మంజూరైన 4305 కోట్లను అదిగమించి సవరణ వ్యయాన్ని మంజూరు చేయడమైనది.

(డి) హెచ్-సిటీ ప్రాజెక్టు లో జీహెచ్ఎంసీకి అవసరమైన వ్యయాన్ని ప్రతి ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం నిధుల నుండి ఖర్చు చేయబడుతుంది. ★ నల్గొండ ఎక్స్ రోడ్ నుండి సైదాబాద్ వయా ఐ.ఎస్ సదన్ మీదుగా ఓవైసీ వరకు సమగ్ర అభివృద్ధి కోసం రూ. 620 కోట్ల అంచనా వ్యయం నకు రాటిఫికేషన్ కోరుటకు కమిటీ ఆమోదం. ★ నారాయణగూడలో ఓల్డ్ మున్సిపల్ మార్కెట్ స్థలంలో నిర్మించిన మోడల్ మార్కెట్ భవన నిర్మాణంలో చేసిన మార్పులకు కమిటీ ఆమోదం.

★టేబుల్ ఐటమ్స్★ ఎం.జె మార్కెట్ నుంచి భూలక్ష్మి దేవాలయం (ముస్లిం జంగ్ బ్రిడ్జి) వయా మాలకుంట బేగం బజార్ రోడ్డు వరకు 30 మీటర్ల వెడల్పుతో అభివృద్ధి చేయుటకు కమిటీ ఆమోదం.

★ ఎస్.ఆర్.డి.పి కింద గచ్చిబౌలి జంక్షన్ వద్ద రెండవ లెవల్ వద్ద కొండాపూర్ వైపు, ఓ.ఆర్.ఆర్ వైపు ఆరు లేన్ల టూ వే ఫ్లైఓవర్ నిర్మాణం మరియు శిల్పా లే అవుట్ నుండి గ్యాస్ కంపెనీ మీదుగా గచ్చిబౌలి జంక్షన్ వరకు 120 అడుగుల వెడల్పు రహదారి ఏర్పాటుకు ఎలివేటెడ్ స్ట్రక్చర్ పద్ధతిలో ఇంజనీరింగ్ ప్రొక్యూర్ మెంట్ అండ్ కన్స్ట్రక్షన్ కింద మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రాజెక్ట్ అమలుకు రీవైజ్డ్ అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ కు కమిటీ ఆమోదం. ★ రోడ్ డెవలప్మెంట్ ప్లాన్ కింద ప్రతిపాదించిన గోషామహల్ పోలీస్ గ్రౌండ్ వద్ద అప్రోచ్ రోడ్ నుండి ఉస్మానియా జనరల్ ఆసుపత్రి వరకు 9.0 మీటర్లు, 12.0 మీటర్లు, 18.0 మీటర్ల విస్తరణతో అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి కమిటీ ఆమోదం.

# హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




కొంపల్లి మేజర్ న్యూస్ : పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ సేవ కార్యక్రమాల నిర్వహణతో ఎందరికో స్ఫూర్తిగా నిలిచిన హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షులు తుటే విజయ్ కుమార్ కు అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి పదిమందికి సహాయం చేసే విధంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేటర్ బాలాజీ నాయక్, 126 డివిజన్ బిఆర్ఎస్ నాయకులు సయ్యద్ సాజిత్, హార్ట్ టూ హెల్ప్ రవి నాయక్, సామాజిక వేత్త మధుబాబు చికిలే, రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ట్రాన్స్పోర్ట్ కమీషనర్ కె. సురేంద్రమోహన్‌నుకల్సిన టీఎన్‌జిఓ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్–డా.ఎస్.ఎం.ముజీబ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉద్యోగుల జె.ఏ.సి.చైర్మన్,టి.ఎన్.జి.ఒ.సెంట్రల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేనీ(ముజీబ్),టి.ఎన్.జి.ఓ. సెంట్రల్ యూనియన్ నేతలు,ఆర్టీఏ. ఫోరం నేతల బృందం గురువారం సోమాజీగూడలోని ఆర్టీఏ కేంద్ర కార్యాలయంలో ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ కె. సురేంద్రమోహన్,జె.టి.సి.(ఐ.టి.అండ్ విజిలెన్స్) చంద్రశేఖర్‌గౌడ్‌లు ప్రత్యేకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి,ఆర్టీఏలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు తగిన చొరవ తీసుకోవాలని ఉద్యోగుల జే.ఏ.సి. నేతలు విన్నవించారు.

### నేషనల్ రోడ్ సేఫ్టీ మాసోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీని నిర్వహించిన గోషామహల్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ డి. బాలాజీ




అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం గోషామహల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ డి. బాలాజీ ఆధ్వర్యంలో గోషామహల్ ప్రాంతంలో వాహనాదారులతోకల్సి రోడ్డు భద్రత అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ డా. బాలాజీ మాట్లాడుతూ వాహనదారులు డ్రైవింగ్ చేస్తున్నప్పుడు,నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడంవల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయని,వాహనాదారులు రోడ్డుమీద జాగ్రత్తగా, వాహనాన్ని నడిపాలని, తప్పని సరిగ్గా తలమీద హెల్మేట్‌ను ధరించి,రోడ్డు ప్రమాదాలబారినుంచి బయటపడవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్.ఐ.లు,ఏ.ఎస్.ఐ. లు,హెచ్.సి .లు,పి.సి. లు, హోమ్‌గార్డులు, వాహనదారులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కలిసిన ట్రస్మా రాష్ట్ర నూతన అధ్యక్షులు శివరాత్రి యాదగిరి



కొంపల్లి మేజర్ న్యూస్ : ఇటీవల ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన జగద్గిరిగుట్ట చైతన్య విద్యానికేతన్ కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి గురువారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 4వ తేదీ నుంచి నిర్వహించనున్న మండల స్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే విచ్చేయాలని ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన శివరాత్రి యాదగిరికి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన పాఠశాలల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన శివరాత్రి యాదగిరికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. శివరాత్రి యాదగిరిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా కోశాధికారి పరశురాం గౌడ్, కుత్బుల్లాపూర్ ట్రస్మా అధ్యక్షులు శ్రీనివాస్, సెక్రటరీ తిరుపతిరెడ్డి, అసోసియేషన్ సభ్యులు నర్సిరెడ్డి, వనజ, అశోక్, ఛాయా, ప్రవీణ్, కుమార్, బలవంత్, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

# బాల్యం నుండే పిల్లల్లో దేశ భక్తి, ధైర్య సాహసాలను పెంపొందించాలి

## ఆల్వాల్‌లో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి




ఆల్వాల్, మేజర్ న్యూస్ :ఆల్వాల్ సర్కిల్ మచ్చబోల్లారం డివిజన్ లో సుభాష్ చంద్ర భోస్ జయంతి ని పొరస్కరించుకొని సూర్యానగర్ సౌత్ కాలనీ తేజా నివాసం వద్ద ఏర్పాటుచేసిన నేతాజీ విగ్రహాన్ని గురువారం కాలనీ వాసులు ఆవిష్కరించారు.ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులార్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్ర బోస్ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు, చిరస్మరణీయుడు అని కొనియాడారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకునేలా పిల్లలకు ఆయన వీరగాధను వివరించాలని, బాల్యం నుండే పిల్లల్లో దేశ భక్తి, ధైర్యం, సాహసాలను ఉగ్గుపాలతో నూరిపోయాలని, అన్నారు. అతనికి దేశం పట్ల ప్రేమ, త్యాగం,అలవర్చుకొని ఆంగ్లేయుల పాలనకు వ్యతికంగా సాగిన పోరాటం లో హింసకు హింసే మార్గమని నమ్మి ఆంగ్లేయులను దేశం నుండి పార్రదోలాలంటే తూటకు తుటాతోనే సమాధానం చెప్పాలని ఆజాద్ హింద్ పౌజ్ పేరుతో సేనను ఏర్పాటు చేసి స్వాతంత్ర సమరాన్ని నడిపి అమరుదయ్యాడు అని తెలిపారు.ఈ సందర్భంగా నేతాజీ విగ్రహాన్ని తయారు చేసిన బసవరాజును వారి సాటి సామెతంగా ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమం లో బోనాల బాల్ రాజు, మల్లారెడ్డి, గోపాల్ రావు, ఆనంద్, జ్యోతి, శ్రీ కాంత్ యాదవ్, మల్లికార్జున్ రెడ్డి, కరుణాకర్ రెడ్డిరాజు, జగన్, ఏనుగౌడ్, శంకర్ గౌడ్, చామకురా శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున్, శ్రీనివాస్ గౌడ్, వక్త ఓం ప్రకాష్, జి. తేజా,అవినాష్ రెడ్డి, నర్సిహ్మా రెడ్డి కాలనీ వాసులు నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయం : మేయర్






నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయమని, ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించి, స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని మేయర్ నీలగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పలు అభివృద్ధి కార్యక్రమాలను మేయర్ నీలగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నిజాంపేట్ మెయిన్ రోడ్డు మంజీరా వాటర్ ట్యాంక్, 14వ డివిజన్ వెంకటరాయ నగర్, 12 డివిజన్ సెట్విన్ కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్, సాయినాథ్ నగర్ కాలనీ శివాలయం వద్ద టాయిలెట్స్ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్ కర్నాటి రాజేశ్వరి వెంకయ్య చౌదరి, చిట్ల దివాకర్, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ టేకుల ప్రవీణ్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఇందిరా, మాజీ సర్పంచ్ వల్ల నాగా చారి, జగన్ యాదవ్, జగదీష్ యాదవ్, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, డివిజన అధ్యక్షులు మామిళ్ళపల్లి శ్రీనివాస్, లింగాల గంగాధర్, కృష్ణమరాజు, ఏలూరు సత్య (నాని), శ్రీశైలం యాదవ్, పృవిద్వి, వర్మ రాజు, మౌలేశ్వరరావు, చెరుకుపల్లి మహేష్, ప్రశాంత్ రెడ్డి, రామానాయుడు, కాంగ్రెస్ పార్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# భారతదేశ శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత నేతాజీదే

## మాధవరం కాంతారావు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: స్వాతంత్ర పోరాటం అహింసా మార్గంలోనే కాదు వీర మార్గంలోనూ తెల్లవారిపై పోరాడుదామని పిలుపిచ్చిన మహావీరుడని కొనియాడారు. కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జి మాధవరం కాంతారావు, గురువారం అసెంబ్లీ పరిధిలోని జనతా నగర్ నందు బిజెపి సీనియర్ నాయకులు యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంతారావు హాజరై నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం అహింసా మార్గంలోనే కాదు వీర మార్గంలోనూ బ్రిటర్లపై పోరాడుదామని ఆజాద్ హిందూ ఫౌజ్ను స్థాపించి దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో కీలకపాత్ర వహించారు. భారత ప్రభుత్వం బోస్ జయంతిని 'పరాక్రమ్ దివస్గా' నిర్వహిస్తుంది, ఆయన శక్తివంతమైన నినాదం నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వేచ్ఛ ఇస్తాను భారతీయులలో దేశభక్తిని ప్రేరేపిస్తుంది. రవీందర్రనాథ్ ఠాగూర్ నేతాజీని దేశ్ నాయక్ అనే బిరుదును అందించారు, క్రమశిక్షణ, దేశభక్తి, దైవభక్తి ఉన్న సేవాతత్పరుడైన సుభాష్ చంద్రబోస్ జీవితం ఆయన పోరాట స్ఫూర్తి మనకు ఆదర్శమని కాంతారావు కొనియాడారు..ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మూసాపేట్ డివిజన్ మాజి అధ్యక్షులు, జిల్లా కన్వీనర్ ఈగల సాయి, బిజెపి నాయకులు కిరణ్, కిషోర్ నేతాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేతాజీ చంద్రబోస్‌కు నివాళులు అర్పించిన కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సుభాష్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా గురువారం ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరవీ రుల్లో నేతాజీ చంద్రబోస్ అగ్రగన్యుడని కొనియాడారు. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా భారతదేశ సైన్యాధిపతి వారి సేవలు మరువలేనివాన్నారు. ఈ కార్యక్రమంలో కొనేటి నర్సింహా రావు, తులసి, నాగిరెడ్డి, వీరేశం, గుబ్బల రమణ, రంగనాథ్, కుమ్మరి శంకర్, మల్లేష్ గౌడ్, శైలజ, పాటిల్, మురళి, త్రిమూర్తులు, నాగార్జున, జగదీష్ చక్రి, పరుశురాం, డి రవి, సలోమి తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ చదివే పేద విద్యార్థినికి ఆర్థిక సాయం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కృష్ణాజి గూడెం వాస్తవ్యురాలు సదానందం కుమార్తె ప్రియాంక ఒక దళిత విద్యార్థిని. ఆమె ఎంతో కష్టపడి ఎంబీబీఎస్ సీటు సంపాదించి జనగామ మెడికల్ కాలేజీలో తన చదువు కొనసాగించడానికి ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. తన చదువుకు ఆర్థిక సహాయం చేయాలని ఆలయ కమిటీని సంప్రదించడం జరిగింది. ఆలయ కమిటీ పేద విద్యార్థినికి ఆర్థిక సహాయము చేయాలని ఆలోచించి గురువారం చల్లా సుధీర్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో రూ.25000 ఆర్థిక సాయన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ జనరల్ సెక్రెటరీ ధనరాజ్, జాయింట్ సెక్రెటరీ రాములు, వెంకట్ రెడ్డి, తులసీదాస్, రవీందర్, అరవింద్, భాస్కర్, శ్యామల, విశ్వేశ్వరి, జయ, అరుణ, మాధవి తదితర కమిటీ సభ్యులు హాజరైనారు.

# వార్డ్ కార్యాలయాన్ని పరిశీలించిన బిజెపి నాయకులు



గాజులరామారం మేజర్ న్యూస్ : 129 సూరారం డివిజన్ వార్డ్ కార్యాలయాన్ని భారతీయ జనతా పార్టీ నాయకులు గురువారం పరిశీలించడం జరిగింది. ప్రజా పాలన సందర్భంగా గ్రామ సభలు నిర్వహిస్తామని చెప్తున్న ప్రభుత్వం డివిజన్ పరిధిలో గ్రామ సభలు నిర్వహించడం లేదని, దీనితో ప్రజలు అయోమయంలో పడి, పనులు మానుకొని దరఖాస్తులు చేసుకోవడానికి వార్డు కార్యాలయానికి రావడం జరుగుతున్నదని అన్నారు. వచ్చిన వారి దరఖాస్తులు తీసుకోవడానికి వార్డు కార్యాలయంలో సిబ్బంది నిరాకరించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బిజెపి నాయకులు తెలియజేశారు. డివిజన్ పరిధిలో వార్డు కార్యాలయాల్లో వచ్చిన వారి దరఖాస్తులు తీసుకోవాలని బిజెపి తరవున డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్ ముదిరాజ్, పత్తి రఘుపతి బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శి సంగీత పాత్ర, రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాసాని రమేష్, సూరారం డివిజన్ బిజెపి ఉపాధ్యక్షులు, బిజెపి నాయకులు రవి నాయక్, గణేష్ పాత్ర, సిద్దార్థ ముదిరాజ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ కవి సి. నారాయణరెడ్డి రచించిన సమన్వయం పుస్తకాన్ని స్వీకరించిన సిటీ క్రైమ్ బ్రాంచ్ ఏసిపి. కె.ఎం. కిరణ్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రముఖ కవి డా. సి. నారాయణరెడ్డి రచించిన "సమన్వయం" అనే విరచితం పుస్తకాన్ని సిటీ క్రైమ్ బ్రాంచ్ ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్ స్వీకరించారు. గురువారం తన కార్యాలయంలో డా.సి. నారాయణరెడ్డి శిష్యుడు రాములు తీసుకువచ్చిన సమన్వయం పుస్తకాన్ని మర్యాద పూర్వకంగా ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్‌నుకల్సి అందజేశారు. అనంతరం కె.ఎం. కిరణ్‌కుమార్ మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధికి, కవిత్వానికి,విభిన్న అంశాలకు సంబంధించిన వాటిని పాటల రూపంలో రచించి,ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజల్లో చెరగనిముద్రను సంపాదించుకున్న గొప్ప తెలుగు కవి డా. సి. నారాయణరెడ్డిఅని ఆయన గుర్తుచేశారు.

# సదరన్ ట్రావెల్స్ హాలిడే మార్ట్ ఇప్పుడు 13 కొత్త నగరాల్లో విస్తరించబడింది



హైదరాబాద్, మేజర్ న్యూస్: సదరన్ ట్రావెల్స్, 45 లక్షల కంటే ఎక్కువ మంది ప్రయాణికులకు మరవురాని ప్రయాణ అనుభవాన్ని అందించడం లో 55 సంవత్సరాల వారసత్వంతో ప్రయాణ పర్యాటక పరిశ్రమలో అగ్రగామి,సదరన్ ట్రావెల్స్ ప్రస్తుతం దేశవ్యాప్తంగా తన అన్ని శాఖలలో హాలిడే మార్ట్ ను నిర్వహిస్తోందని ఆ ట్రావెల్స్ యాజమాన్యం వెల్లడించింది. గురువారం హైదరాబాద్ లకిడికపూల్ లోని ట్రావెల్స్ కార్యాలయం ముస్తఫా టవర్ ల నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు. కంపెనీ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక తమిళనాడులోని 13 కొత్త నగరాలలో హాలిడే మార్ట్ ను నిర్వహిచాలని తద్వారా భారీ నగదు డిస్కౌంట్ ఆఫర్లను కస్టమర్లకు అందించాలని నిర్ణయించింది.హాలిడే మార్ట్ నిర్వహిచే ప్రదేశాలు: జనవరి 24 నుండి 26వ తేదీ వరకు కాకినాడ, భీమవరం, చీరాల, తిరుపతి, హిందూపురం, కర్నూలు, కడప, ఖమ్మం, సూర్యాపేట, హుబ్లీ, కోయంబత్తూరు.ఫిబ్రవరి 1వ తేదీ నుండి 2వ తేదీ వరకు పార్వతీపురం, ఆంధ్రప్రదేశ్, ఫిబ్రవరి 1 నుంచి 3వ తేదీ వరకు మహబూబాబాద్ లో తెలంగాణ సదరన్ ట్రావెల్స్ దేశవాప్తంగా కస్టమర్ల అభిరుచులకు అనువైన ప్రయాణ సౌకర్యాలను అనుభవంతో అందించడంలో సదరన్ ట్రావెల్స్ అంకిత భావంతో పనిచేస్తుంది అన్నారు. ప్రయాణాన్ని గతంలో కంటే సౌకర్యంగా ఈ కొత్త హాలిడే మార్ట్ విస్తరించడం ద్వారా మరింత మంది ప్రయాణికులకు ప్రయోజనము పొంది విధంగా దేశీయ అంతర్జాతీయ టూర్ ప్యాకేజీలను 60,000 వరకు ప్రత్యేక డిస్కౌంట్ లను అందిస్తోంది.కస్టమర్లు పొందే ఆఫర్లు: 2000 పైగా అంతర్జాతీయ దేశీయ హాలిడే ప్యాకేజీలపై 60,000 వరకు భారీ నగదు డిస్కౌంట్ !మా 0% వడ్డీ ఈఎంఐ ఎంపికతో ప్రయాణించండి! రూ. 5000/- టోకెన్ మొత్తాన్ని మాత్రమే చెల్లించి. అంతర్జాతీయ దేశీయ టూర్ ప్యాకేజీలను రిజర్వ్ చేయగలరు. మహా ధమాకా 2025 లక్కీ డ్రాలో బుక్ చేసి పెద్దగా గెలుపొందే అవకాశాన్ని పొందండి కియా కార్, మోటర్ బైక్, సింగపూర్ టూరిని గెలుచుకునే అవకాశం కలదు, మరెన్నో అద్భుతమైన బహుమతులను గెలుచుకోండి! హాలిడే ప్యాకేజీలపై హెవీ క్యాష్ డిస్కౌంట్స్ ఆఫర్లు : సదరన్ ట్రావెల్స్ 2000+ అంతర్జాతీయ, దేశీయ టూర్ ప్యాకేజీలపై భారీ నగదు తగ్గింపులు, అద్భుతమైన ఆఫర్లను అందిస్తోందని తెలిపారు. 60,000 వరకు నగదు తగ్గింపు గ్రూప్ ఇంటర్నేష నల్ హాలిడే బుకింగ్ తో ఉచిత డొమెస్టిక్ హాలిడే, మహా కుంభమేళా జీవితకాల అనుభవం: సదరన్ ట్రావెల్స్ ఇటీవల వోల్వో ద్వారా మహా కుంభ ప్యాకేజీ కోసం ఢిల్లీ నుండి అద్భుతమైన కొత్త గ్రూప్ టూర్ ను ప్రారంభించింది. విమాన ధరలు సాధారణ ఛార్జీల కంటే 4 రెట్లు పెరిగినందున దక్షిణ భారతదేశం నుండి చాలా మంది ప్రయాణికులు ప్రయాణించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కంపెనీ గమనించింది. ఈ సవాలును పరిష్కరించడానికి సదరన్ ట్రావెల్స్ తన గ్రూప్ టూర్ ను ఢిల్లీ నుండి ప్రారంభించింది, ఇది ప్రయాణికుల డబ్బుకు విలువనిస్తుంది.సదరన్ ట్రావెల్స్ ప్రయాణాన్ని సరసమైనదిగా మరియు అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి కట్టుబడి ఉంది. మా వార్షిక 'హాలిడే మార్ట్'ని కొత్త నగరాలకు పొడిగించడం ఉత్తమ ప్రయాణ ఒప్పందాలు అనుభవాలతో దేశవ్యాప్తంగా కస్టమర్లకు సేవలందించడంలో మా అంకితభావానికి నిదర్శనం. హాలిడే మార్ట్ సేల్ సమయంలో, ప్రజలు తమకు నచ్చిన ఏదైనా టూర్ ప్యాకేజీని గణనీయమైన తగ్గింపుతో బుక్ చేసుకోవచ్చు.ధర,ప్యాకేజీ మొత్తం చెల్లించకుండా. కేవలం రూ. 5000/- టోకెన్ మొత్తాన్ని బుకింగ్ అమౌంట్ గా పరిగణించవచ్చు. ఈ కాలంలో కస్టమర్లు హాలిడే మార్ట్ అందించిన అదే ధరను కలిగి ఉంటారు డిసెంబర్'25 వరకు బుక్ చేసుకున్న ఏవైనా టూర్లకు టోకెన్ మొత్తం సర్దుబాటు చేయబడుతుంది. సదరన్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ కృాఎష్ణమోహన్ తెలిపారు. 2025లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మహా కుంభమేళాతో,ఈ చొరవ మా కస్టమర్లు ఉత్తమ మైన ఒప్పందాలను పొందేందుకు మహా కుంభ మేళా ఆధ్యాత్మిక ప్రయాణాన్ని సులభంగా ప్లాన్ చేసుకోవడానికి అనుమతిస్తుంది. సదరన్ ట్రావెల్స్ మహా కుంభ్ కోసం ప్రత్యేకంగా క్యూరేటెడ్ ప్యాకేజీ లను కలిగి ఉంది, ఈ గ్రాండ్ ఈవెంట్ లో భాగం కావాలనుకునే భక్తులకు అవాంతరాలు లేని సుసంపన్నమైన అనుభవాన్ని అందిస్తుంది. 2025లో మా అత్యధికంగా అమ్ముడవుతున్న మరియు ఎక్కువగా కోరిన గమ్యస్థానాలు. తీర్థయాత్ర : మహా కుంభం 2025, సరస్వతీ పుష్కరాలు, శాంకరీ దేవి శక్తి పీఠం, సీతా అమ్మన్ ఆలయంతో కూడిన శ్రీలంక రామాయణం ట్రయల్ ,అంకోర్ వాట్ వియత్నాంతో, కంబోడియా, చార్ధామ్, దోదం యాత్ర,వారణాసి, అయోధ్యవిహార యాత్రలు: సదరన్ ట్రావెల్స్ లో అత్యంత ప్రసిద్ధ హాలిడే గమ్యస్థానాలు కాశ్మీర్, ఈశాన్య, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, కేరళ,14 రోజులు యూరోపియన్ ప్యాకేజీలు ఈ సీజన్ లో అత్యంత ప్రాచుర్యం పొందాయి. వారు సందర్శన ప్రత్యేక విహారయాత్రలతో కూడిన సమగ్ర ప్యాకేజీని జంగ్ జోచ్, మౌంట్ టిట్లిస్కు అందజేస్తున్నారు. సదరన్ ట్రావెల్స్ వారి ప్రయాణికుల ఆహార కోరికలను కూడా చూసుకుంది. ఈ పర్యటనలో అన్ని ఇతర అంతర్జాతీయ గ్రూప్ డిపార్చర్లలో సౌండియన్ ఫుడ్ను అందిస్తోంది. యూరప్ తో పాటు, సదరన్ ట్రావెల్స్ సింగపూర్, మలేషియా, థాయిలాండ్, దుబాయ్, ఆస్ట్రేలియా ప్రపంచవ్యాప్తంగా టూర్ ప్యాకేజీలను కూడా అందిస్తుంది. మహా ధమాకా లక్కీ డ్రా- కీయా కార్, మోటార్ సైకిల్స్, గోల్డ్, సింగపూర్ టూర్ ప్యాకేజీని గెలుచుకునే అవకాశం మహా ధమాకా లక్కీ డ్రాలో 25 లక్షల విలువైన బహుమతులను గెలుచుకునే అవకాశం: కీయ కారు, మోటార్క్, గోల్డ్ బిస్కెట్లు, సింగపూర్ టూర్ మరెన్నో అందిస్తోందని తెలిపారు.

# ఘనంగా మంత్రి లోకేష్ బాబు జన్మదిన వేడుకలు



కాప్రా,మేజర్ న్యూస్..తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, అంద్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు 42వ జన్మదిన వేడుకలు గురువారం ఉప్పల్ నియోజక వర్గ నాయకుల అధ్వర్యంలో డాక్టర్ ఎఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ ఎన్ టీఆర్ సర్కిల్ వద్ద కేక్ కట్ చేసి సంభరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్,మాజీ అధ్యక్షులు అశోక్ కుమార్ గౌడ్,మాజీ ఉపాధ్యక్షులు టీజీకే మూర్తి,నాయకులు గడ్డమీది రాములు యాదవ్,ఎర్ర రమేష్ గౌడ్,దూడల సాంబమూర్తిగౌడ్,నిర్మలా గౌడ్,ఉప్పల్ ఆడ్ హక్ కమిటీ మెంబర్లు కనక మెడల రాంబాబు,రుద్రగొని రాంచందర్ గౌడ్,నీరుకొండ సతీష్ బాబు,సూర్ణం రాజేష్,తిక్కప్రక్రాష్, శ్రీరాములు,పాండు,పమ్ కుమార్ గౌడ్,జంగారెడ్డి,ఉమాశంకర్ గౌడ్,శివానంద్, వెంకటేశ్వర్ రావు,రామకృాఎష్ణ,వడ్లమూడి శ్రీనివాస్,కిషోర్,సత్యం,నందం గౌడ్,బొప్పన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 'మాధురి'కి అభినందన..'



ముషీరాబాద్,మేజర్న్యూస్ ःరచయిత్రి మాధురి ఇంగువకు తెలుగు పాటలపై మక్కువ ఎక్కువ. సినీగీత రచయిత వేటూరి సినీగీతాలపై విశ్లేషణ చేస్తూ వేటూరి గీతామృతం పుస్తకాన్ని వెలువరించారు. రెండు సంపుటాలుగా ఉన్న ఈ విశ్లేషణల పుస్తకం తొలి సంపుటి ఇటీవల ఆవిష్కరింపబడి సంచనం సృష్టించింది. గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ ,శంకరం వేదిక ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞానకేంద్రంలో గిడుగు జాతీయ పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు.వేటూరి గీతామృతం(విశ్లేషణ)- రచయిత్రి ఇంగువ మాధురికి గిడుగు జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేసారు. ఆమె తరఫున కొంపెల్ల వెంకటరావు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డా.జి.రాధారాణి, గిడుగు రామమూర్తి అధ్యక్షురాలు కాంతి కృష్ణ, శంకరం వేదిక అధ్యక్షురాలు యలవర్తి ధనలక్ష్మి బిక్కికృష్ణగుమ్మడి గోపాల రావు, కంఠంనేని రవిశంకర్, డా.జెల్ది విద్యాధర్ తదితరులు అతిథులుగా హాజరై మాధురి ఇంగువ సాహితీసేవను ప్రశంసించారు. రచయిత్రి మాధురి ఇంగువ (అమెరికా)హై దరాబాద్ సెంట్రల్ యూనివ ర్శిటీనుండి ఎంఎ చేసారు. తపస్వి మనోహరం, అడుసుమల్లి అనిల్కుమార్ స్మారక పురస్కారం,జీడిగుంట రామచ ంద్రమూర్తి స్మారక పురస్కారం ,ఉస్మానియా రచయితల సంఘం 'గాధాసృజన సంయమి'ఇలా 50కిపైగా పురస్కారాలను ,సర్టిఫికేట్లను మాధురి సృజన అందు కున్నారు.బాల్యం నుండే సాహిత్యంపై అభిరుచిని పెంచుకుంది మాధురి .వైణికు రాలిగా కూడా శిక్షణ పొందారు. ఆంగ్ల,తెలుగు సాహిత్యాల అధ్యయనంతో పాటు సాఫ్ట్వేర్ రంగంలో ప్రవేశించారు రచయిత్రి మాధురి ఇంగువ.

# ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయంతో చదివి సమాజంలో మంచి గుర్తింపు పొందాలి-జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయంతో చదివి సమాజంలో మంచి గుర్తింపు పొందాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని అన్నారు. గురువారం మహేంద్ర హిల్స్లోని ప్రభుత్వ బి.సి. బాలుర వసతి గృహంలో విద్యార్థిని,విద్యార్థులకు ప్రేరణ,శిక్షణ తరగతులను ఆయన జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి ఉత్తీర్ణత జీవితంలో స్థిరపడడానికి తొలిమెట్టని,ప్రతి విద్యార్థి రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఉపకార వేతనాలు,సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ప్రణాళికబద్ధంగా చదివి ఉత్తీర్ణత సాధించి సమాజంలో మంచి గుర్తింపును తీసుకురావాలన్నారు. అనంతరం ఆయన ప్రత్యేకంగా విద్యార్థులకు స్టడి మెటీరియల్,ప్యాడ్,కంపాస్ బాక్స్,పెన్నులను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతోకల్సి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బి.సి. సంక్షేమ శాఖ అదను డైరెక్టర్ బి.సి.కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ భట్టు మల్లయ్య భట్టు ప్రసంగిస్తూ విద్యార్థులు పరీక్షలు అంటే భయపడిన అవసరం లేదని,,భయంవల్ల చదివించి మర్చిపోతారని,కష్టంతో కాకుండా ఇష్టంతో చదివినప్పుడే పరీక్షల్లో ఫలితాలు సాధిస్తారన్నారు. పదవ తరగతి పరీక్షలకు ఇంకా 60 రోజులు ఉన్నందున ప్రణాళికబద్ధంగా,ఏకాగ్రతతో చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి. సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్ చంద్రశేఖర,జిల్లా ఉప సంచాలకులు జి. ఆశన్న,సహాయ వెనుకబడిన సంక్షేమ అధికారులు నరసింహులు, సంజీవులు,కృష్ణమూర్తి, నీరజారెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ను సత్కరించిన రిటైల్ ఫ్లవర్స్ వెండర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు



అబిడ్స్జోన్ ఇన్ఛార్జ్,మేజర్న్యూస్ః గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా తలారి మల్లేష్ ముదిరాజ్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువారం రిటైల్ ఫ్లవర్ వెండర్స్ అసోసియేషన్ తెలగాణ హైదరాబాద్ తరపున అధ్యక్షులు సయ్యద్ ఉమర్,ప్రధాన కార్యదర్శి కె.డి. దినేష్,ఉపాధ్యక్షులు ఖదీర్ అలీ,ఆశ్వాక్ఉద్దీన్,కోశాధికారి కమాల్ఖాన్, సయ్యద్ ముక్తార్లు ప్రత్యేకంగా నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ను,వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్,కమిటీ డైరక్టర్లు,మార్కెట్ కమిటీ గ్రేడ్ -2 సెక్రెటరి శ్రీనివాస్ తదితర అధికారులను ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు ప్రత్యేకంగా నూతన మార్కెట్ కమిటీ చైర్మన్,కమిటీ ప్రతినిధులకు ,మార్కెట్ యార్డులో నెలకున్న సమస్యలను పరిష్కరించి,తమకు తగిన న్యాయం చేయాలని వారు కోరారు.

# ఇది స్టుడెంట్స్ ఫ్రెండ్లీ ప్రభుత్వం -పసుపులేటి నాగేశ్వరరావు



ముషీరాబాద్,మేజర్న్యూస్ ःసూర్యాపేట జిల్లా కేంద్ర గ్రంథాల యంలో నిరుద్యోగ యువతకోసం హైదరాబాద్ నగరంలో ఉన్నట్లుగా మధ్యాహ్నభోజన సౌకర్యాన్ని కల్పిం చారు. జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ వంగ వీటి రామారావు ప్రారంభించారు. గ్రంథాలయ సంస్థ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధుయక్షుడు పసుపులేటి నాగేశ్వరరావు పాల్గొన్నారు. రాష్ట్రప్రభుత్వం ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడమే గాక విద్యార్థుల అవసరాలను తీర్చడం అభినందనీయమని స్టుడెంట్స్ ఫ్రెండ్లీ ప్రభుత్వం గా సీఎం రేవంత్రెడ్డి ప్రభుత్వం ఉందని పసుపులేటి నాగేశ్వరరావు అభినందించారు. ఈమేరకు పసుపులేటి ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

# రేషన్ కార్డుల విషయంలో ప్రజలను మభ్యపెడుతున్న సర్కార్

## బీఆర్ఎస్ నేత వుస్తే శ్రీకాంత్ విమర్శ



చార్మినార్, మేజర్ న్యూస్: రేషన్ కార్డుల పంపిణీ అప్పుడు ఇప్పుడు అంటూ తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి సర్కార్ మభ్యపెడుతోందని బీఆర్ఎస్ హైదరాబాద్ పార్లమెంట్ కంటెస్టెడ్ అభ్యర్థి వుస్తే శ్రీకాంత్ విమర్శించారు. మొదట గ్రామసభల్లో లబ్ధిదారులకు ఎంపిక చేసి ఇస్తామని, ఆ తరువాత చార్మినార్ పాతబస్టాండ్ పరిధిలో వచ్చేనెల కౌంటర్ల ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. హైదరాబాద్ పరిధిలో మరి ముఖ్యంగా చార్మినార్ నియోజకవర్గ పరిధిలో కేవలం 17 వేల దరఖాస్తులు మాత్రమే రేషన్ కార్డుల కోసం వచ్చిందని పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. హైదరాబాద్ నగరంలో మరి ముఖ్యంగా పాతబస్తీలో ఎక్కడలేని పేదరికం ఉందని ఇక్కడే పేదలు తెలంగాణ వ్యాప్తంగా కంటే ఎక్కువగా ఉన్నారని ఆయన గుర్తు చేశారు. ఇలాంటి చోట అత్యధిక రేషన్ కార్డు పంపిణీ చేయాల్సింది పోయి కేవలం 17000 మాత్రమే దరఖాస్తులు వచ్చాయని చెప్పడంతోనే రేవంత్ రెడ్డి సర్కార్ రేషన్ కార్డులు పంపిన విషయంలో ఎంత చిత్తశుద్ధి ప్రదర్శిస్తుందో అర్థమవుతుందన్నారు. కేవలం కులగనన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు పంపిణీ చేయడం సరికాదన్నారు. ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి పేదల నుండి దరఖాస్తు స్వీకరించి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలోని పేదల సంక్షేమం కోసం తమ నేత కేటీఆర్ ఎంతో పోరాడుతున్నారని గుర్తు చేశారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు దక్కకపోతే తాము కూడా ఉద్యమిస్తామని ఆయన రేవంత్ రెడ్డిను హెచ్చరించారు.

# నూరేళ్లు వర్ధిల్లాలి....మరింత ప్రజా సేవా చేయాలి

## నారా లోకేశ్ పేరిట భాగ్య లక్ష్మి గుడిలో టీడీపీ నేతల పూజలు



చార్మినార్, మేజర్ న్యూస్: నూరేళ్లు వర్ధిల్లాలి మరింత ప్రజా సేవా చేయాలి అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏపీ మంత్రి నారా లోకేష్ 42వ జన్మదినం పురస్కరించుకొని ఆయన పేరిట తెలుగుదేశం పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ నాగు నగేష్ ఆధ్వర్యంలో చార్మినార్ భాగ్య లక్ష్మి గుడిలో ప్రత్యేక పూజలు చేసి అర్చన చేయించారు. అనంతరం దర్గాలోకూడా ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా చారిత్రాత్మక చార్మినార్ ముందు ఎండీ అన్వర్ ఆధ్వర్యంలో నారా లోకేశ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా నాగు నగేష్ మాట్లాడుతూ చంద్రబాబు తరహాలో పాలనలో నారా లోకేశ్ రాణిస్తున్నారని కొనియాడారు. ఐటీ వంటి రంగాలలో దూసుకెళ్లడంతోపాటు అనేక నూతన ఆలోచనలతో పాలనలో నూతన ఒరవడికి నారా లోకేశ్ తెరలేపారని ప్రశంసించారు. రాజకీయాలలో యువతకు నారా లోకేశ్ రోల్ మాడల్ గా మారారని, యువత ఆయన బాటలో పయనించాల్సిన అసరముందన్నారు. నారా లోకేశ్ నాయకత్వం పార్టీకి తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఇదిలావుంటే జొగిందర్ సింగ్ ఆధ్వర్యంలో సుల్తాన్ షాహీ లోని నేతాజీ సుభాష్ చంద్ర బోస్ విగ్రహానికి నేతాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగు నగేష్ తోపాటు బి.శ్యాంసుందర్, బీ.వై.శ్రీకాంత్, నాగరాజ్, జోగిందర్ సింగ్, ఏం.విజయ్, రాజీ రెడ్డి, వెంకట్ సాయి వరుణ్, అహ్మద్ షరీఫ్, అజయ్, సత్య కృాష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఎన్ఎఫ్ సి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : రాజ్యసభ ఎంపి అర్ క్రిష్ణయ్య




కాప్రా,మేజర్ న్యూస్..అణుఇంధన సంస్థ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు తగిన కృాషి చేస్తానని రాజ్యసభ సభ్యులు అర్ క్రిష్ణయ్య పేర్కోన్నారు.గురువారం అణు ఇంధన సంస్థ హైదరాబాద్ కంపెని అన్ని కార్మిక సంఘాల అధ్వర్యంలో నిర్వహించిన దర్నా కార్యక్రమంలో ఆయన పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణ రంగంలో కీలకమైన ఎన్ఎఫ్ సి ఉద్యోగులకు,కార్మికులకు అందిస్తున్న సిహెచ్ఎస్ఎస్ పథకాన్ని సిజిహెచ్ఎస్ఎస్ గా మార్చడంతో సంస్థ ఉద్యోగులకు,కార్మికులకు తీవ్ర అన్యాయం జర్గుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని మార్చి ఉద్యోగులకు తగిన న్యాయం చేకూరేలా కృాషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు టిఆర్ దేవకుమార్,ప్రధాన కార్యదర్శి టి రతన్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ మురలీగౌడ్,కోశాధికారి భరత్ కుమార్,యూనియన్ ప్రతినిధులు రఖేష్ ప్రసాద్,రంగనాధరావు, యాకుబ్,కోటిబాబు, క్రిష్ణంరాజు, బోసుబాబు, హన్మంత్, నరేష్ కుమార్,శ్రీనివాసులు, శ్రీశైలం,సుబేదార్, ఆలీఅహ్మద్, ఇతర కార్మికులు పాల్గోన్నారు.



ఆల్వాల్ : ఆల్వాల్ లోతుకుంట లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా నల్ల బాలవంతా రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మేరకు కమిటీ తీర్మానించందని, గతం లో అధ్యక్షునిగా కొనసాగిన ప్రకాష్ బాబు అవకతవకలకు పాల్పడినందున సభ్యులందరు సమావేశం నిర్వహించి బలవంత రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపా రు. ఈ సందర్భంగావిజయ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బల్వాంత రెడ్డి ఘనంగా సత్కరించారు. బల్వంత్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకముంచి ఈ భాధ్యత నాపై యుంచినందుకు అందరికి ధన్యవాదాలు తెలువుతున్నానని అన్నారు.భవిష్యత్తులో మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా అసోసియేషన్ సంక్షేమం కోసం పని చేస్తానన్నారు.

## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు సందర్భంగా కెపిహెచ్బి నాలుగో రోడ్ లోని గ్లోబల్ ఎడ్జ్ పాఠశాలలో గురువారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు పేరిట విద్యార్థులకు ఎంవీఐ శ్రీనుబాబు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. అనంతరం కూకట్ పల్లి ఆర్టీఏ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించటానికి కృాషి చేయాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు , ట్రాఫిక్ ఎస్ఐ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొమాండూరి రామాచారికి సత్కారం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : లిటిల్ మ్యూజిషన్స్ అకాడమీ వ్యవస్థాపకులు కొమాండూరి రామాచారిని రవీంద్రభారతిలో ఘనంగా సత్కరించారు. శ్రీరామా సాంస్కృతిక సేవాసంస్థ వ్యవస్థాపకులు చంద్రశేఖర్ గుర్తి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.డా.కేవీరమణాచారి, వంశీరామరాజు, వెంకటేశ్వరశర్మ, దైవజ్ఞశర్మ తదితరులు అతిథులుగా హాజరయ్యారు. 'లిటిల్'సంస్థ ఆధ్వర్యంలో సంగీతలహరి నిర్వహించారు.

## దట్టంగా కమ్ముకున్న పొగమంచు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నగరంలోని పలు ప్రాంతాల్లో చలి మరింత పెరిగింది. శివారు ప్రాంతాల్లో దట్టంగా పొగమంచు అలుముకుంటుంది. మౌలాలి కమాన్ రోడ్డు వద్ద గురువారం ఉదయం 8 గంటల సమయంలో పొగ మంచు కప్పేసింది. రోడ్ల మీద ఎదురొచ్చే వాహనాలు కనపడక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. సంక్రాంతి తరువాత ఒకేసారి ఉష్ణోగ్రతలు తగ్గుతుండటంతో ముఖ్యంగా రాత్రపూట చలి బాగా పెరుగుతుందని, తెల్లవారుజామున చలి బాగా ఉండటంతో పాటు ఉదయం 8 గంటలు దాటినా మంచు కమ్ముకోవడంతో బయటకు వెళ్ళలేక పోతున్నామని స్థానికులు అంటున్నారు.

## హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు ఆధ్వర్యం లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈఫ్లాగ్ మార్చ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్తీల్లో కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎస్.ఐ.లు,ఏ.ఎస్.ఐ.లు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సంఘ సేవకురాలు సి.ఆర్. స్వరూపారాణి



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్న్యూస్ః అయోధ్యలో శ్రీరాముడి మందిరాన్ని నిర్మించి, ఏడాది కాలం పూర్తి అయిన నేపథ్యంలో గురువారం విజయనగర్‌కాలనీలోని మహిళా మండలి ప్రాంగణంవద్ద ప్రముఖ సంఘసేవకు రాలు,మహిళా మండలి నాయకురాలు సి.ఆర్. స్వరూపారాణి ప్రత్యేకంగా శ్రీరాముడు,సీతాదేవి,లక్ష్మణుడు ,హనుమంతుడి విగ్రహాలకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, అనంతరం ఆమె అందరికి తీర్థ,ప్రసాదాలను స్థానికులకు పంపిణీ చేశారు.